


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**బుధవారం** ఫిబ్రవరి 21,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుమాఘ మాసం - శుక్ల పక్షంతిథి:ద్వాదశి మ12.39 వరకువారం:బుధవారం (సౌమ్యవాసరే) నక్షత్రం:పునర్వసు మ3.34 వరకు యోగం:ఆయుష్మాన్ మ1.19 వరకు కరణం:బాలువ మ12.39 వరకు తదుపరి కౌలువ రా1.13 వరకువర్జ్యం:రా12.08 - 1.51దుర్ముహూర్తము: ఉ11.50 - 12.36అమృతకాలం:మ1.02 - 2.43 రాహుకాలం:మ12.00 - 1.30యమగండ/కేతుకాలం: ఉ7.30 - 9.00

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 147 వైఎస్ఆర్/కడప బుధవారం 21 ఫిబ్రవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 147 YSR/KADAPA Wednesday, 21 February 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# విశాఖ శాశ్వత క్యాంపస్ ను ప్రారంభించనున్న ప్రధాని మోడీ, సీఎం జగన్..

విశాఖపట్నం : ఫిబ్రవరి 19 (తరణం బ్యూరో) ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం శాశ్వత క్యాంపస్ ప్రారంభానికి సిద్ధమైంది. నగర శివారున ఆనందపురం మండలం గంభీరంలో 436 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ క్యాంప్‌సను ఇవాళ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారుఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఇతర అధికారులు కూడా వర్చువల్ గానే పాల్గొంటారు. ఇక, రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీ మేరకు కేంద్ర ప్రభుత్వం విశాఖకు ఐఐఎంను కేటాయించిందికాగా, భవనాల నిర్మాణానికి అవసరమైన 472.61 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయగా.. గత టీడీపీ ప్రభుత్వం ఆనందపురం మండలంలోని గంభీరంలో 436 ఎకరాల భూమిని కేటాయించింది. శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి 2015 జనవరి 17న అప్పటి కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ భూమి పూజ చేయగా.. ఈ పనులు పూర్తికావడంతో ప్రధాని మోడీ దీన్ని నేడు ప్రారంభించనున్నారు. శాశ్వత క్యాంప్‌సను 62,350 చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దారు. దీంట్లో ఫుట్‌బాల్ గ్రౌండ్, క్రికెట్ మైదానం, ఇండోర్, అవుట్‌డోర్ గేమ్స్‌కు అనుగుణమైన సదుపాయాలు, జిమ్, యోగా, మెడిటేషన్ సెంటర్లను కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అలాగే, 1500 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్యానల్స్ సైతం ఏర్పాటు చేశారు. కాగా, గత తొమ్మిదేళ్ల నుంచి ఆంధ్ర వర్సిటీలోని (ఏయూ) తాత్కాలిక క్యాంప్‌సలో ఐఐఎం తరగతులను కొనసాగిస్తున్నారు. తొలి బ్యాచ్ 2015లో స్టార్ట్ అయింది.




# వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా స్కీమ్‌లు పేదలకు వరాలు:

## లబ్ధిదారులు



తాడేపల్లి: ఫిబ్రవరి 20 (తరణం బ్యూరో)వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా స్కీమ్‌లపై సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి జరిగిన వర్చువల్ సమావేశంలో మాట్లాడిన మంత్రి మేరుగ నాగార్జున , లబ్ధిదారులు పథకాలు అద్భుతమని కొనియాడారుసమావేశంలో వారేమన్నారంటే వారి మాటల్లోనే..గొప్ప పథకం: మేరుగ నాగార్జున, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిఅందరికీ నమస్కారం, వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం మన రాష్ట్రంలో గొప్ప ప్రెస్టీజియస్ పథకం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలో గౌరవ ప్రదంగా వివాహం నిర్వహించుకునేలా ఏర్పాటుచేసిన కార్యక్రమం ఇది. ఇంత గొప్ప కార్యక్రమం జరుగుతుంటే ప్రతిపక్షాలు ఇప్పటికీ కళ్ళులేని కబోదుల్లా కళ్యాణమస్తు తీసేశారంటున్నారు. వారికి చెంపపెట్టు ఈ స్కీమ్. ఈ మధ్య బెంగళూరులో సామాజిక న్యాయంపై దక్షిణాది రాష్ట్రాల సమావేశం జరిగింది. ఈ కళ్యాణమస్తు కూడా చదువుకు లింక్ అయింది, అన్ని రాష్ట్రాల కన్నా మిన్నగా ఏపీలో నిరక్షరాస్యత తగ్గిందని చెప్పడంతో ప్రతి ఒక్కరూ మన రాష్ట్రాన్ని పొగిడారు. సీఎంగా మీరు చేస్తున్న ఈ గొప్ప విప్లవం సామాజిక విప్లవానికి తెరతీసింది. ఏపీ ప్రజానీకం దీనిని గమనించాలని కోరుకుంటున్నానుసమావేశంలో వారేమన్నారంటే వారి మాటల్లోనే..గొప్ప పథకం: మేరుగ నాగార్జున, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిఅందరికీ నమస్కారం, వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం మన రాష్ట్రంలో గొప్ప ప్రెస్టీజియస్ పథకం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలో గౌరవ ప్రదంగా వివాహం నిర్వహించుకునేలా ఏర్పాటుచేసిన కార్యక్రమం ఇది. ఇంత గొప్ప కార్యక్రమం జరుగుతుంటే ప్రతిపక్షాలు ఇప్పటికీ కళ్ళులేని కబోదుల్లా కళ్యాణమస్తు తీసేశారంటున్నారు. వారికి చెంపపెట్టు ఈ స్కీమ్. ఈ మధ్య బెంగళూరులో సామాజిక న్యాయంపై దక్షిణాది రాష్ట్రాల సమావేశం జరిగింది. ఈ కళ్యాణమస్తు కూడా చదువుకు లింక్ అయింది, అన్ని రాష్ట్రాల కన్నా మిన్నగా ఏపీలో నిరక్షరాస్యత తగ్గిందని చెప్పడంతో ప్రతి ఒక్కరూ మన రాష్ట్రాన్ని పొగిడారు. సీఎంగా మీరు చేస్తున్న ఈ గొప్ప విప్లవం సామాజిక విప్లవానికి తెరతీసింది. ఏపీ ప్రజానీకం దీనిని గమనించాలని కోరుకుంటున్నాను

# మాది రైతు ప్రభుత్వం

## ప్రకృతి సాగు, తృణధాన్యాలకు మరింత ప్రోత్సాహం: మోదీ

## తృణధాన్యాలపై భారీగా పెట్టుబడులకు ఇదే సమయంప్రకృతి వ్యవసాయంతో మన నదులను కాపాడుకోవాలి

లక్నో/సంభాల్/న్యూఢిల్లీ: ఫిబ్రవరి 19 (తరణం బ్యూరో) భారతీయ ఆహార ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా డైనింగ్ టేబుళ్లపై ఉండాలన్నదే మనందరి ఉమ్మడి లక్ష్యమని, ఆ దిశగా కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారువ్యవసాయ రంగాన్ని నూతన మార్గంలోకి తీసుకెళ్లడానికి మన ప్రభుత్వం రైతన్నలకు తోడ్పాటునందిస్తోందని చెప్పారు. వారికి అన్ని విధాలా అండగా నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు.దేశంలో ప్రకృతి వ్యవసాయం, తృణధాన్యాల సాగును ప్రోత్సాహిస్తున్నట్లు చెప్పారు. సూపర్ ఫుడ్ అయిన తృణధాన్యాలపై పెట్టుబడులకు ఇదే సరైన సమయమని సూచించారు. ఉత్తరప్రదేశ్‌లో రూ.10 లక్షల కోట్లకుపైగా విలువైన 14,000 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ సోమవారం శంకుస్థాపన చేశారు. మరికొన్నింటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఉత్తరప్రదేశ్‌లో గంగా నది పరివాహక ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని పిలుపునిచ్చారు.దీనివల్ల రైతులు లబ్ధి పొందడంతోపాటు నది సైతం కాలుష్యం నుంచి బయటపడుతుందని పేర్కొన్నారు. మన నదుల పవిత్రను కాపాడుకోవాలంటే ప్రకృతి వ్యవసాయం చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. ఆహార శుద్ధి రంగంలో లోపాలు అరికట్టాలని సంబంధిత పరిశ్రమ వర్గాలకు సూచించారు. స్వచ్ఛమైన ఉత్పత్తులు అందించాలని కోరారు. 'జీరో ఎఫెక్ట్, జీరో డిఫెక్ట్' అనే



విధానంతో పనిచేయాలన్నారు.సిద్ధార్థనగర్ జిల్లాలో పండిస్తున్న కలానమాక్ బియ్యం, చందౌలీలో పండిస్తున్న బ్లాక్ రైస్ గురించి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ రెండు రకాల బియ్యం విదేశాలకు పెద్ద ఎత్తున ఎగుమతి అవుతున్నట్లు తెలిపారు. మన ఆహార ఉత్పత్తులను ప్రపంచం నలుమూలలకూ చేర్చే సమ్మిళిత ప్రయత్నంలో ఇదొక భాగమని అన్నారు. వ్యవసాయ రంగంలో రైతులతో కలిసి పనిచేయాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేవారు. యూపీలో ప్రభుత్వ అలసత్వానికి చరమగీతం పాడి పెట్టుబడులకు రెడ్ కార్పెట్ పరుస్తున్నామన్నారు. సంభాల్ జిల్లాలో శ్రీకల్కీ ధామ్ ఆలయ నిర్మాణానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళుర్పించారు.

# మార్చి 9 తర్వాత లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్.




దిల్లీ: ఫిబ్రవరి 19 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికల తేదీలపై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది.లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఈసీ గత కొన్ని రోజులుగా రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్న విషయం తెలిసిందే. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలు నిర్వహించిన అధికారులు షెడ్యూల్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం. మార్చి 9వ తేదీ తర్వాత ఈసీ ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.దేశవ్యాప్తంగా లోక్‌సభతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటితో పాటు జమ్మూకశ్మీర్ లోనూ అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. ఇందుకోసం మార్చి 8-9 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఈ బృందం సమావేశం కానున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు, బలగాలపై అందులో చర్చించనున్నారు. ఆ తర్వాత మార్చి 12-13 తేదీల్లో ఈసీ బృందం జమ్మూకశ్మీర్‌లో పర్యటించి క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పరిశీలించనుంది. లోక్‌సభతో పాటే స్థానిక అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించే అవకాశాలపై ఒక అంచనాకు రానున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత మార్చి రెండోవారంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది.

# భారత్ జోడో న్యాయ యాత్ర...

## రాహుల్ గాంధీకి త్వరలో అస్సాం సీఐడీ సమన్లు

ఢిల్లీ: ఫిబ్రవరి 20 (తరణం బ్యూరో)కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి అస్సాం సీఐడీ త్వరలో సమన్లు పంపనున్నట్లు సమాచారం. గత నెలలో గువహతిలో భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా జరిగిన ఘర్షణలపై రాహుల్‌ను అస్సాం సీఐడీ విచారించనుంది.ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో రాహుల్‌గాంధీతో పాటు సీనియర్ కాంగ్రెస్ నేతలు కేసి వేణుగోపాల్, జైరామ్ రమేష్, శ్రీనివాస్ బివి, కన్నయ్యకుమార్, గౌరవ్ గొగొయ్ తదితరుల పేర్లను పోలీసులు చేర్చారు.కాగా, గత నెలలో అస్సాంలో భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా రాజధాని గువహతిలో యాత్ర ప్రవేశిస్తే అరెస్టు చేస్తామని సీఎం హిమంత బిశ్వశర్మ వార్నింగ్ ఇచ్చారు. అయినా రాహుల్‌గాంధీ వెంట ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గువహతి శివార్లలో ఏర్పాటు చేసిన బారికేడ్లను బద్దలు కొట్టి పోలీసులతో ఘర్షణకు దిగారు. ఈ సందర్భంగా పోలీసులు కాంగ్రెస్ నాయకులపై స్వల్ప లాఠీఛార్జ్ కూడా చేశారు.బారికేడ్లను బద్దలు కొట్టినప్పటికీ యాత్ర గువహతిలోకి ప్రవేశించకుండా జాతీయ రహదారి(ఎన్‌హెచ్-27) మీద నుంచి వెళ్లిపోయింది. తాము బారికేడ్లను బద్దలు కొడతాం కాని నిబంధనలను ఉల్లంఘించమని రాహుల్ స్పష్టం చేశారు. ఈ ఘటనపై సీఎం హిమంత స్పందించారు. తాము రాహుల్ గాంధీని ఈ కేసులో



లోక్‌సభ ఎన్నికల తర్వాత అరెస్టు చేస్తామని చెప్పారు. ఎన్నికల ముందు రాజకీయం చేయదలుచుకోలేదన్నారు. హోం మంత్రి కూడా తానే అయిన సీఎం హిమంత ఈ కేసు విచారణను సీఐడీకి అప్పగించారు.

21.02_Thur-Tharanam 1-8.qxd 2/20/2024 7:51 PM Page 2



# కలెక్టర్, ఎస్పీ, సైదాపురం లో ప్రభుత్వం భూములను కాపాడండి..



నెల్లూరు ఫిబ్రవరి 20(తరణం బ్యూరో )సైదాపురం మండలంలో ఏదొక చోట అక్రమ మైనింగ్ జరుగుతూనే ఉంది...నిన్న,మొన్న తుమ్మల తలుపూరులో జరగ్గా...ప్రస్తుతం చాగణం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరుగుతుండడంతో అటవీ అధికారులు దాడులు జరపడంతో అక్రమార్కులు ఉడాయించారు..దీంతో అటవీ అధికారులు వివిధ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.సైదాపురం మండలంలోని చాగణం గ్రామ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలోమంగళవారం అనుమతులు లేని మైనింగ్ లో అక్రమ తవ్వకాలను అక్రమార్కులు చేపట్టారు.మైనింగ్ లో జంగిల్ క్లియర్ చేసి తవ్వకాలు చేపట్టారు.ఇది తెలుసుకున్న అటవీ శాఖాధికారులు అక్కడికి చేరుకున్నారు.ఇది గుర్తించిన అక్రమార్కులు వాహనాలు వదిలి పరారయ్యారు..ఇకనైనా ఉన్నతాధికారులు అక్రమ మైనింగ్ పై దృష్టి సారించి ప్రభుత్వ భూములను కొల్లగొట్టకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి..

## దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ..
## కలెక్టర్ లక్ష్మీ షా
## ఆర్డీవో కిరణ్ కుమార్







నెల్లూరు ఫిబ్రవరి 20(తరణం బ్యూరో )డివిజన్ లో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని, భూ వివరాల నమోదులో అధికారులు అలసత్వం వహిస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా హెచ్చరించారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించి వారి సమస్యలు సావధానంగా విన్నారు.గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు.ఈ స్పందనకు తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా హాజరయ్యారు.వివిధ శాఖల అధికారులు,సిబ్బందితో కలిసి ఆయన వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు ఇచ్చిన వినతులు స్వీకరించారు. తమ సమస్యలను వారు కలెక్టర్ కు వివరించారు.ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలిచ్చారు. దివ్యాంగుడు.. ట్రై సైకిల్ కావాలని కలెక్టర్ ను కోరగా వెంటనే తిరుపతి నుండి ట్రై సైకిల్ పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమస్యలు విన్నవించిన వారికి వెంటనే రసీదులు అందజేశారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.సోమవారం మధ్యాహ్ననికి తిరుపతి నుండి ట్రై సైకిల్ రావడంతో కలెక్టర్ చేతుల మీదుగా దివ్యాంగుడికి అందజేశారు.అనంతరం కలెక్టర్ లక్ష్మీ శా మీడియాతో మాట్లాడుతూ.. డివిజన్ స్థాయిలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఎక్కువగా భూ సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలన్నీ సక్రమంగా ప్రజలకు అందుతున్నాయని, భూ సమస్యలను త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఎక్కడైనా భూ వివరాల నమోదులో అధికారులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. 18 సంవత్సరాలు వయసు నిండిన వారు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కిరణ్ కుమార్, గ్రామీణ సీఐ వేణుగోపాల్ రెడ్డి, డివిజన్ లోని అన్ని మండలాల తహసిల్దార్లు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు "గ్రామ దేవత - మహిమ" అంశంపై వ్యాచరచన పోటీలు

## ..కన్వీనర్ ఆడారి కుమార స్వామి వెల్లడి



(అనకాపల్లి.ఫిబ్రవరి20, తరణం ప్రతినిధి)స్థానిక విజయరామరాజుపేట గ్రామదేవత శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారు జాతర మహోత్సవం సందర్భంగా గ్రామ కమిటీ పూర్తి సహాయ సహకారాలతో పబ్లిక్ స్వచ్ఛంద సేవా సంస్థ విజయరామరాజుపేట కమిటీ ఆధ్వర్యంలో తేదీ 21-2-2024 అనగా బుధవారం ఉదయం 10 గంటలకు మాధవ సదన్ కమ్యూనిటీ హాల్ నందు 10,వ తరగతి లోపు విద్యార్థిని,విద్యార్థులకు "గ్రామ దేవత - గ్రామ దేవత మహిమా" అనే అంశంపై వ్యాచరచన పోటీలు కలవని ఆసక్తిగల విద్యార్థిని,విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా కన్వీనర్ ఆడారి కుమారస్వామి,కో కన్వీనర్స్ బొబ్బిలి సురేష్ ఆడారి శ్రీను,అల్లు త్రినాథ్ ఒక ప్రకటనలో కోరుచున్నారు,పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ ప్రోత్సాహ బహుమతి కలవని,మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ ను 7386613333 సంప్రదించవలిసిందిగా తెలిపారు.

# బెస్త సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి..

## అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు మడితం రమణ.



మదనపల్లె ఫిబ్రవరి 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లె పట్టణం గొల్ల పల్లె బై పాస్ రోడ్డు నందు గల నీల కంఠేశ్వర స్వామి ఆలయం లో భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్క రించుకొని బెస్త సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బెస్త కులస్తులు పెద్ద ఎత్తున భీష్మ ఏకాదశి పూజ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగిందని అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు మడితం రమణ అన్నారు. మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమం లో భీష్మ ఏకాదశి విశిష్టత ను చాటి చెబుతూ నూతన సంవత్సర క్యాలండర్ ను విడుదల చేసి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బెస్త సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు మడితం రమణ మాట్లాడుతూ భీష్మ ఏకాదశి కి ఎంతో విశిష్టత ఉ ందన్నారు. ఈ పర్వదినం రోజున విష్ణు సహస్రనామము చదివితే పాపాలు తొలగి పుణ్యం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కార్తీక మాసంలో దీపానికి ఎంత విశిష్టత ఉందో, భీష్మ ఏకాదశి కి అంతే ప్రాముఖ్యత ఉందన్నారు. కురుక్షేత్ర యుద్ధ సమయంలో గాయపడిన భీష్ముడు అంపశయ్య మీద ఉన్న సమయంలో ధర్మరాజుకి విష్ణు సహస్ర నామాన్ని బోధించిన పరమ పవిత్రమైన రోజు భీష్మ ఏకాదశి అంటారన్నారు. ఈరోజు ఏ కార్యక్రమం తలపెట్టిన అది విజయ వంతం అవుతుందనే నమ్మకం తో పాటు శ్రీమహావిష్ణున్ని పూజించిన వారికి స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని పెద్దలు విశ్వాసం అన్నారు. తనయుడు త్యాగానికి సంతోషించి తండ్రి భీష్మునికి స్వచ్ఛంద మరణం పొందే వరాన్ని ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మత్స్యకార సొసైటీ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ కురుక్షేత్ర సంగ్రామంలో తీవ్రంగా గాయపడి, తన ఇష్టానుసారం కురు పితా మహుడు భీష్మాచార్యుడు గతించిన రోజు భీష్మ ఏకాదశి అని గుర్తు చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ డిపార్ట్మెంట్ హరినాథ్, పి మురళి, శ్రీనివాసులు, ఎం శివయ్య, వెంకటరత్నం, వెంకటరమణ, గురునాద్, వేణుగోపాల్, గిరి, సుధా, శారద, శేఖర, బెస్త కులస్తులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ద్వారా మల్టీ పర్పస్ గోడౌన్లను ప్రజల కు అందుబాటులోకి తీసుకోరండి.

## కలెక్టర్ హరినారాయణన్



నెల్లూరు ఫిబ్రవరి20(తరణం బ్యూరో )జిల్లా లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను పూర్తి స్థాయిలో కంప్యూటరీకరణ చేసి బహుళ ప్రయోజన కార్యకలాపాలను (మల్టీ పర్పస్ ఆక్టివిటీస్)పెంచాలని జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా సహకార అభివృద్ధి సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సహకార సంఘంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా లావాదేవీలు ఎక్కువగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సహకార సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన మల్టీపర్పస్ గోడౌన్లను అందరూ వినియో మించే విధంగా చూడాలన్నారు. జన ఔషధీని గురించి ప్రాథమిక సహకార సంఘాల ద్వారా ప్రచారం చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి సుధా భారతి, డిపిఓ సుస్మిత రెడ్డి జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, మార్కెటింగ్ ఏడి అనిత కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫైర్ సేఫ్టీలేని ఫ్యాక్టరీలు, మాల్స్ పై చర్యలు తీసుకోవాలి

## -కాంగ్రెస్ పార్టీ కార్మికవిభాగం రాష్ట్రఅధ్యక్షుడు
## చెప్పలి పుల్లయ్య.





కడప, చిన్న చౌక్, ఫిబ్రవరి- 20-( తరణం విలేఖరి)- కడప నగరవ్యాప్తంగా ఫైర్ సేఫ్టీలేని ఫ్యాక్టరీలు, మాల్స్ పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్మికవిభాగం రాష్ట్రఅధ్యక్షులు చెప్పలి పుల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జిల్లాకార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు.ఫైర్ సేఫ్టీలు మెజర్మెంట్స్ పాటించకుండా, కార్మికుల ప్రాణాలు రిస్క్ లో పెడుతున్న యాజమాన్యాలపై అధికారులు కొరడా ఝులిపించాలని ఆయన అన్నారు.ఏదో ఒకప్రమాదం జరిగితేతప్ప అధికారులు ఇన్స్పెక్షన్ చేసి ఫ్యాక్టరీలు, మాల్స్,హాస్పిటల్స్ మొదలగు వాటిపైన చర్యలు తీసుకునే దాఖలాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికుల ప్రాణాలుపోతే తప్ప మీరు స్పందించరా అని ఆయన అధికారులను ప్రశ్నించారు. నగరంలోఉన్నటువంటి ఫ్యాక్టరీలు, మాల్స్ లో కనీసం 40శాతం వరకైనా ఫైర్ సేఫ్టీలు ఉన్నాయా అని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి రక్షణ విషయంలో తగు జాగ్రత్తలు పాటించని ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మీడియా సమావేశంలో కార్మికవిభాగం జిల్లాఅధ్యక్షుడు అరుణ్ కుమార్, టాక్సీ యూనియన్ స్టేట్ కోఆర్డినేటర్ హబీబుల్లా, జిల్లా నాయకులు ఇమ్రాన్, అనిల్, సాయి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ దోపిడీ లో మౌనం దేనికి సంకేతం

## ఉమ్మడి నెల్లూరు జిల్లా ఏ ఐ కె ఎం ఎస్
## అధ్యక్షులు డి పి పోలయ్య



నెల్లూరు ఫిబ్రవరి 20(తరణం బ్యూరో )సైదాపురం మండలం లోని తుమ్మల తలుపూరు లోని పురాతన తిప్ప తో పాటు పట్టా భూములు లో ఒరుపల్లి చెరువు లో జరుగుతున్న అక్రమ మైనింగ్ దోపిడీ అధికారుల కను సైగలో సాగే అధికార పార్టీ మాఫియా దేనికి సంకేతం అని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఏ ఐ కె ఎం ఎస్ అధ్యక్షులు డి పి పోలయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైదాపురం మండలం లో ఒకటిన్నర ఏళ్ళ నుండి అధికార పార్టీ లో నీ మైనింగ్ మాఫియా అడ్డ దారులు తొక్కి కోట్ల రూపాయల ను దోచుకు పోతోందని ఆరోపించారు.భవిష్యత్తు తరాలకు కూడా జీవనోపాధి దొరక కుండా ఖనిజ సంపద కనుచూపు మేరలో లేకుండా చేస్తున్నారని విమర్శించారు.గ్రామాలలో ప్రజా ప్రతినిదులు సర్పంచ్ లు ఎం పి టి సి లు మౌనం వెనుక కారణాలు ఏమిటని ఆయన ప్రశ్నించారు.ప్రజలు తిరగబడి పోరాడ కుంటే ఖనిజ సంపద మన దేశానికి అవసరసమయంలో కూడా దొరక కుండా పోతుందని ఆయన ఆరోపించారు.ఇప్పటి కైనా అధికారులు పార్టీలకు అతీతంగా కళ్ళు తెరిచి ఖనిజ సంపదను కాపాడు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు నెల్లూరు జిల్లా కార్యదర్శి కె రమేష్, ఐ ఎఫ్ టియు నాయకులు పి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

21.02_Thur-Tharanam 1-8.qxd 2/20/2024 7:51 PM Page 3



# హంద్రీనీవా సుజల ప్రవంతి ని బహుద ప్రాజెక్టు కు అనుసందానం చేయాలి.

### మండల కేంద్రానికి ఆగిపోయిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిది వేల్పుల శ్రీధర్.



మదనపల్లె ఫిబ్రవరి 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :హంద్రీనీవా సుజల ప్రవంతి ని బహుద ప్రాజెక్టు కు అనుసందానం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిది వేల్పుల శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం లో క్షేత్రస్థాయిలో పర్యటించి గతం లో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, సమస్య ను ఆరాతీశారు. మదనపల్లె నుండి నిమ్మనపల్లి మండల కేంద్రానికి అసంపూర్తిగా ఆగిపోయిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. అదే విధంగా నిమ్మనపల్లి నుండి కందూరు రోడ్డు విస్తరణ చేయడం తో పాటు గుంతలు రోడ్డు కు యుద్ధ ప్రాతి పదికిన మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. అలాగే కస్తూరిబా స్కూల్ కాంపౌండ్ నిర్మాణం తో పాటు భద్రత ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ముఖ్యం గా మండల కేంద్రం లో బస్టాండ్ ఏర్పాటు చేసి ప్రయాణికులకు, ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. హంద్రీ నీవా జలాలను ప్రతి చెరువుకు మళ్ళించి నీటి %శీ% నింపాలని కోరారు. ఈ సందర్భంగా వేల్పుల శ్రీధర్ మాట్లాడుతూ నిమ్మనపల్లి మండలంలో అనేక సమస్యలు తిష్ట వేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల మాటున అభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయిని విమర్శలు గుప్పించారు. గ్రామీణ రైతాంగం పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే హంద్రీనీవా జలాలతో బహుదా ప్రాజెక్టు కు అనుసంధానం చేసి చెరువులకు నీటిని మళ్లించి సస్యశ్యామలం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దారాపారేసి, రాజంపేట పార్లమెంట్ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి , మహిళా విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీదేవి, కిసాన్ టౌన్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ రెడ్డి తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లె శాఖగ్రంధాలయం లో 22వ తేది డియస్సీ ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ.

### శాఖ గ్రంధాలయ అధికారిని వసంత కుమారి.




మదనపల్లె ఫిబ్రవరి 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :చిత్తూరు కుట్టి డియస్సీ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో డియస్సీ అభ్యర్థులకు ఉచిత పుస్తకాల పంపిణి కార్యక్రమం ఈ నెల 22 వ తేదిన జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు మధుబాల నేతృత్వంలో మదనపల్లి శాఖ గ్రంధాలయం అధికారి వసంత కుమారి ఆధ్వర్యంలో జరగనుంది. గురువారం జరిగే కార్యక్రమం లో డియస్సీ కి అప్లై చేసిన విద్యార్థులకు సేవాదృక్పదం తో ఉచిత స్టడీ మెటీరియల్స్ నుకుట్టి డియస్సీ కోచింగ్ సెంటర్ సహకారం తొ అందజేస్తున్నట్లు వసంత కుమారి చెప్పారు. ఈ మెటీరియల్ కావలసిన మొదటి 50 మంది విద్యార్థులు టెట్ మార్కుల జాబితాతో పాటు టెట్ మరియు డియస్సీ ఆన్లైన్ అప్లికేషన్ మరియు రెండు ఫోటో లతో శాఖ గ్రంధాలయానికి హాజరు కావాలని చిత్తూరు కుట్టి డియస్సీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పవన కుమారి తెలిపారు. ముస్లింమైనారిటీ విద్యార్థులకు ఉచిత డియస్సీ కోచింగ్ ఇస్తామని తెలియజేశారు. అర్హత, ఆసక్తి ఉన్న మైనారిటీ విద్యార్థులు టెట్, డిఎస్సి ఆన్లైన్ దరఖాస్తులు, టెట్ మార్కుల జాబితా, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ఆదాయ ధృవ పత్రాలు, విద్యార్హత సర్టిఫికేట్లు, 4 ఫోటోలు తీసుకొని స్థానిక శాఖ గ్రంధాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని డీఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9491844963 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

# ఓటు హక్కు నీ జన్మ హక్కు

### ఓటు హక్కును వినియోగించుకుందాం ,ఓటు విలువ చాటి చెబుదాం.




కమలాపురం, ఫిబ్రవరి 20(తరణం విలేఖరి)భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ,నెహ్రూ యువకేంద్ర, ఆదేశాల మేరకు మదర్ థెరీసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమలాపురం పట్టణంలో ఉన్నటువంటిప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థినీ విద్యార్థులకు “”ఓటు హక్కుల గురించి మరియు ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలిజేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కమలాపురం మండల తాహసిల్దార్ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ రాముడు ,డిప్యూటీ తాసిల్దార్, అహల్యా, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి వెంకటేశ్వర్లు ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ పాల్గొన్నారుముఖ్య అతిథులు అయినటువంటి కమలాపురం మండల తాహసిల్దార్ సుబ్రహ్మణ్యం, మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కు “ఓటు”, ప్రజాస్వామ్యంలో శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని మన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలంటే మంచి పాలకులు అవసరం అని, మంచి పాలకులను ఎన్నుకోవాలంటే ఓటు హక్కు ఉపయోగించుకోవాలని తెలిపారు.మరో అతిథి మున్సిపల్ కమిషనర్ రాముడు , మాట్లాడుతూ ఓటే వజ్రాయుధం ఓటు వేయకపోతే నీ భవిష్యత్ శూన్యం యువత తెలిపారు.. ఒకే ఒక్క ఓటుతో ప్రధాన మంత్రి పదవి కోల్పోయిన వారున్నారని ఒక్క ఓటుతో అధికారం చేపట్టిన వారు ఉన్నారన్నారు.. ప్రతి ఒక్కరు ఓటుతో హక్కు వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. మదర్ థెరీసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతు యువత ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికలలో ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకోవాలని దేశ భవిష్యత్తు సుపరిపాలన అందించే పాలకులపై ఆధారపడి ఉంటుందని తెలియజేశారు ర్యాలీలో పాల్గొన్న విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతరా బృందం పాల్గొని ర్యాలీని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది..

# అత్యంత వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహెూత్సవం.

### శ్రీసంతాన నేలమల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.



మదనపల్లె ఫిబ్రవరి 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మండలంలోని సిటిఎం గ్రామ పంచాయతీ, చిన్నాయన చెరువుపల్లి, రేగడగొల్లపల్లిలో వెలసిన శ్రీసంతాన నేలమల్లేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త బీదం మల్లయ్య, ఆలయ కమిటీ చైర్మన్ మల్ రెడ్డి, బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి), శివయ్య, రాజన్న (ముదివేడు), పి.సురేంద్ర యాదవ్ (ముదివేడు), నందకుమార్, భాస్కర్ (మండ్యంవారి పల్లి), భాస్కర్ రెడ్డి (సోమల), చంద్రశేఖర్, జీవి నాయుడుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్వజస్తంభ ప్రతిష్టతోపాటు కుంభాభిషేకం నిర్వహించడం జరిగిందన్నారు. మాఘ శుద్ధ దశమి రోజున ధ్వజస్తంభ ప్రతిష్ట చేయడం శుభసూచక మన్నారు. శ్రీనేలమల్లేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఆ పరవశివుడు దీవెనలతో ఆలయాన్ని అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు దాతలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతిరోజు ఆలయంలో పూజలు నిర్వహిస్తున్నామని, ఇక ప్రతి సోమవారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది శివరాత్రి వేడుకలు ఎంతో బ్రహ్మాండంగా నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఈ ధ్వజస్తంభ ప్రతిష్ట మహెూత్సవానికి విచ్చేసి జయప్రదం చేసిన భక్తులు, గ్రామస్తులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజ సేవకులు మహబూబ్ బాషా, షాజహాన్ లకు సన్మానం



కడప, చిన్న చౌక్, ఫిబ్రవరి-20-(తరణం విలేఖరి)-సమాజ సేవ, సంగీత సేవలు అందించిన షాజహాన్, మహబూబ్ బాషాలు ఆదర్శమని రాయలసీమ ఉర్దూ రచయితల సమాఖ్య ప్రధానకార్యదర్శి సత్తార్ ఫైజి అన్నారు. కడపనగరం బళ్లారిరోడ్డులోని సిటి మెగాఫర్నీచర్ కార్యాలయంలో వీరికి ఏర్పాటుచేసిన అభినందనసభలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్తార్ ఫైజి మాట్లాడుతూ షాజహాన్ మానవహక్కులకోసం విశేష కృషిచేసారని ఇటీవల ఇంటర్ నేషనల్ పీస్ అంబాసిడర్( డబల్యు హెచ్ ఆర్ సి )నేషనల్ కోర్ కమిటీ సభ్యులుగాను,సౌత్ ఇండియా అధ్యక్షుడుగాను ఎన్నికైన సంధర్భంగా పలువురు వారికి ప్రశంసలు, శుభాకాంక్షలు అందజేశారని తెలిపారు. అలాగే ప్రముఖ హిందీగాయకుడు జూనియర్ రఫీ మహబూబ్ బాషా గత నలభైఏళ్లుగా వందలాది గానకచ్చేరీలు, భక్తిగేయాలు తన మధుర కంఠస్వరంతో పాడుతూ ప్రజల మన్ననలు పొందారన్నారు. ఇటీవల ఎ. పి. రాష్ట్ర డిప్యూటీ సి.యం అంజద్ బాష లైఫ్ టైమ్ అఛ్యుమెంట్ అవార్డుతొ వారిని సత్కరించారని,వీరి సేవలను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. చిత్తశుద్ధితొ నిస్వార్ధ కళాకారులు సమాజసేవ చేసినప్పుడె గుర్తింపు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువగాయకులు రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రప్రభుత్వం మరియు ఎడెక్స్ సంస్థయొక్క ఒప్పందాన్ని బహిర్గతం చేయాలి

### - ఎ బి వి పి.




కడప, చిన్న చౌక్, ఫిబ్రవరి-20-(తరణం విలేఖరి)-రాష్ట్రప్రభుత్వం ఎడెక్స్ సంస్థతో ఒప్పందం చేసుకుందని,అయితే దీనివల్ల ప్రయోజనాలు దేవుడెరుగు కానీ నష్టాలు కూడా ఉన్నాయని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్తకార్యదర్శి కోడూరు మల్లికార్జున అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యాలు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు విద్యార్థి పరిషత్ ఎప్పుడు వ్యతిరేకం కాదని, ఇటువంటి నూతన ప్రణాళికలు ఎటువంటి అవకతవక్కలు లేకుండా పూర్తిస్థాయిలో ఇంప్లిమెంట్ అయ్యేవిధంగా చూసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో బై జ్యూస్ లాంటి సంస్థలతోచేసిన ఒప్పందాలు, వాటివల్ల జరిగిన నష్టాలనుకూడా పరిగణంలోకి తీసుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. ఇప్పుడు చేసుకున్న ఒప్పందంలో ముఖ్యంగా పరీక్షలకు సంబంధించి విద్యార్థి నేర్చుకున్న తర్వాత దానిని ఏ విధంగా మూల్యాంకనం చేస్తారు, సర్టిఫికెట్ ఎవరు ఇస్తారు అనేటువంటి విషయాలపై సరైన అవగాహన కల్పించాల్సి

ఉందని,పైగా విద్యాసంవత్సరం ముగింపు దశలో దీనిని తీసుకురావడంలో ఆంతర్యం ఏమిటని? ఇటువంటి విద్యా విషయాలపై అవగాహనలేని సంస్థలను రాష్ట్రానికి తీసుకువచ్చి నాణ్యమైనటువంటి విద్యను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమౌతుందని, ఇది నిరూపించుకోవడంలో రాష్ట్రప్రభుత్వం విజయం సాధించిందని ఏబీవీపీ భావిస్తోందని, రాష్ట్రంలో దాదాపు 80శాతం అధ్యాపకుల పోస్టులఖాళీలతో దారుణ స్థితిలో విశ్వవిద్యాలయాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా, ప్రత్యేక నిధులను కేటాయించకుండా విద్యారంగాన్ని గాలికివదిలేసిన పరిస్థితి ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో

ఉందన్నారు. అలాగే పాలిటెక్నిక్ , డిగ్రీ కళాశాలల్లోను, యూనివర్సిటీలోనూ నైపుణ్యం ఉన్నటువంటి అధ్యాపకులను భర్తీ చేయడం ద్వారా నాణ్యమైనటువంటి విద్యను అందించగలుగుతాము అనేవిషయాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నగరకార్యదర్శి శంకర్, వంశీ, హరి, నాని తదితరులు పాల్గొన్నారు.

# హెూమియోతో మెరుగైన ఫలితాలు

### హెూమియోపతి వైద్యంతో ఇతర ఆరోగ్య సమస్యలు రావు. డాక్టర్ జాకీర్ హుస్సేన్



కమలాపురం. ఫిబ్రవరి 20(తరణం విలేకరి/హెూమియోపతిలో ఆరోగ్య సమస్యలకు చక్కని పరిష్కారాలు ఉన్నాయని కమలాపురం ప్రభుత్వ హెూమియోపతి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షాకీర్ హుస్సేన్ అన్నారు. కమలాపురం పట్టణంలోని గురుకుల పాఠశాల, , కళాశాల విద్యార్థినీ లకు మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి నిరోధకశక్తి పెంపొందించడానికి, జలుబు, దగ్గులకు, మహిళలలో బహిష్టు సమయాలలో వచ్చే కడుపునొప్పి తదితర వ్యాధుల నివారణకు, జ్ఞాపకశక్తి పెంపొందించ దానికి హెూమియో మందులు ఉన్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఆహారంలో ఆకుకూరలు ఉ ండేవిధంగాచూడాలన్నారు.కురుకురే ల వంటి పదార్ధాలను తినకపోవడం ఆరోగ్యానికి మంచిదని వివరించారు.అనంతరం విద్యార్థు లచే జెల్సీమియమ్ 200 హెూమియోపతి మాత్రలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల%డ%కళాశాల ఉపాధ్యాయునీలు సిబ్బంది పాల్గొన్నారు.

21.02_Thur-Tharanam 1-8.qxd 2/20/2024 7:51 PM Page 4



# షిరిడి సాయి మందిరం వార్షికోత్సవ ప్రత్యేక పూజలు



కడప ఫిబ్రవరి 21 (తరణం విలేకరి) శ్రీ షిర్డీసాయి మందిరం అగనంపూడి లో 24 వ వార్షికోత్సవం అత్యంత ఘనంగా జరిగింది.ఉదయం 5 గంటల 15 నిమిషములకు కాకడ హారతి తో తదుపరి బాబా పంచామృత అభిషేకం అధ్యక్షుడు కొయ్య వెంకట రమణా రెడ్డి, వ్యాసశర్మ, పి ఎల్ ఎన్ రాజు. శంభుడు. , రామారావు దంపతులతో బాబా వారికి పంచామృత అభిషేకం, అలంకరణ, పుణ్యాహ వచనం,మండపరాధన,శ్రీసాయిమూలమంత్రంహోమం,తదుపరి,అగనంపూడి చిత్తా రామారావు ఆధ్వర్యంలో, బొర్రామాంబ పారాయణం కమిటీ సభ్యులు, మరియు సాయి మహిళా పారాయణం కమిటీ సభ్యులు డి సత్యలక్ష్మి, జి లీలావతి ఆధ్వర్యంలో అఖండ భజన కార్యక్రమం తో పాటు సాయి చాలీసా, విష్ణు మరియు లలితా సహస్ర పారాయణం, హనుమాన్ చాలీసా ,తదితర భక్తి పాటలు ఆలపించారు.ఈ కార్య క్రమనికి,ద్రోణం రాజు శ్రీ వాత్సవ,కె చరణ్, తిప్పల దేవన్, శ్రీకాంత్,దొర బాబు, వి నారాయణరావు,పాల్గొనగా,కొయ్య వెంకట రమణా రెడ్డి మాతృ మూర్తి కొయ్య అప్పల నరసమ్మ బాబా మందిరానికి,10000 రూపాయలు విరాళము ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో కొయ్య రమణారెడ్డి, అరుణ దంపతులు,కొయ్య భాస్కర్ రెడ్డి,వరలక్ష్మి,దంపతులు,కొయ్య రామ కృష్ణా రెడ్డి కమిటీ కి అందచేశారు. అన్న ప్రసాద కార్యక్రమాన్ని శ్రీ వత్సవ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్య క్రమాల్లోకొయ్య వెంకట రమణా రెడ్డి, డి వ్యాసశర్మ, ,పి రామారావు, జి శంభుడు,పి ఎల్ ఎన్ రాజు,టోపి రాజు పి పవన్ కుమార్,కిషోర్ , రాజు,నవీన్,మహిళా కమిటీ సభ్యులు కె అరుణ,డి సత్యలక్ష్మి, జి లీలావతి,పి కుమారి, కన్నమ్మ, ఎం పద్మావతి,సహరా పద్మ ,,వి లీలా వతి,రాజ్యలక్ష్మి,ఎం పద్మ పూజ కార్యక్రమాలు ఆస్థాన పురోహితులుటేకు మళ్ళ చంద్ర మౌళి,భాను చందర్ పాల్గొన్నారు

# సొంతూరులో గ్రామస్తులతో మమేకమైన పుట్టా సుధాకర్ యాదవ్

## - పలుగురాళ్ల పల్లె గ్రామ పంచాయతీలో పుట్టా కు స్థానికుల బ్రహ్మారథం



బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 20(తరణం విలేఖరి) :మండలంలోని పలుగురాళ్ల పల్లె గ్రామ పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో స్థానిక నాయకులతో పలుగురాళ్ల పల్లె పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులతో మరియు గ్రామ ప్రజలతో మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలతో, నాయకులతో మమేకమయ్యారు. రానున్న 2024 ఎన్నికల్లో మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, పూజ శివ యాదవ్, మోహన్, సబ్బరామశర్మ, దుగ్గిరెడ్డి, నాగరాజు, స్వామి, వీరయ్య, రాజారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వీరారెడ్డి, రామసుబ్బయ్య, దాసు, చిన్న, చెన్నయ్య, బుజ్జి, రామకృష్ణ, బాలాజీ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.

# ధోబిఖాన ప్రారంభోత్సవం చేసిన ఎంపీ డా. భీశెట్టి వెంకట సత్యవతి



(అనకాపల్లి.ఫిబ్రవరి20, తరణం ప్రతినిధి)ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం ఖాజీపాలెం గ్రామం నందు 5 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన ధోబిఖాన ని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతమ్మ ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు వి రమణ మూర్తి రాజు ప్రారంభించారు,అనంతరం ఎంపీ,ఎమ్మెల్యే తమ సమస్యను పరిష్కరించి ధోబిఖాన నిర్మించినందుకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఖాజీపాలెం సర్పంచ్ పీలా నర్సింగ్ రావు,ఉప సర్పంచ్ రాజు,అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కె విష్ణుమూర్తి,అచ్యుతాపురం మండలం కోన సంధ్య బుజ్జి,మల్లవరం గ్రామ సర్పంచ్ వాసు,జగ్గంపేట గ్రామ సర్పంచ్ దొడ్డి వెంకటలక్ష్మి కృష్ణ, అచ్చుతాపురం గ్రామ సర్పంచ్ విమాల నాయుడు,కన్వీనర్ సచివాలయం కన్వీనర్ మామిడి శ్రీను,బండి విష్ణు,గణపర్తి గ్రామ సర్పంచ్ నాయుడు మరియు వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేటు ఆస్పత్రుల వైద్యులు ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వాలి

## డి.ఐ.ఓ డాక్టర్ ఉషశ్రీ



రాయచోటి ఫిబ్రవరి20 తరణం ప్రతినిధి ప్రయివేటు ఆస్పత్రుల వైద్యులు ,స్కాన్ కేంద్రాల వైద్యులు, ల్యాబ్స్, డియాగ్నోస్టిక్స్ కేంద్రాల సిబ్బంది రోజువారీ,నెలవారీ నివేదికలు ప్రభుత్వానికి ఇవ్వాలని అన్నమయ్య జిల్లా పి.సి.పి.ఎన్ డి.టి.నోడల్ అధికారి మరియు డి.ఐ.ఓ డాక్టర్ ఉషశ్రీ అన్నారు. మంగళవారం మదనపల్లె జిల్లా ఆస్పత్రిలోని డి.ఈ.ఐ. సి.హాల్ లో మదనపల్లె డివిజన్ పరిధిలోని ప్రయివేటు ఆస్పత్రులు,స్కాన్ సెంటర్స్ యొక్క వైద్యులు ల్యాబ్స్, డియాగ్నోస్టిక్స్ సిబ్బందికి వారు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన నివేధికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి.ఐ.ఓ డాక్టర్ ఉషశ్రీ మాట్లాడుతూ ఏ. పి. ఏ. పి.ఎమ్. సి.ఈ 2002 చట్టం ,పి.సి.పి.ఎన్. డి.టి.చట్టం 1994 ప్రకారం ప్రయివేటు ఆస్పత్రులు, స్కాన్ సెంటర్స్, ల్యాబ్స్, డియాగ్నోస్టిక్స్ కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని నడుపుకోవాలని లేనిచో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్పత్రిలో ఉండాల్సిన కనీస సౌకర్యాలు త్రాగునీరు, రోగులు వేచియుండు హాల్,మరుగుదొడ్లు, వార్డులు, ఫైర్ సేఫ్టీ,లిఫ్ట్,ర్యాంప్,పార్కింగ్ ప్రదేశం వంటివి తప్పక నిర్వహించాలని ఆదేశించారు. రోగులకు అందించు చికిత్సలకు బిల్లులు ఇవ్వాలి,వారు అందించు చికిత్స లకు చేయు ఛార్జి లు అనగా ధరల పట్టికను రెసిప్షన్ లో ప్రజలకు కనపడే విదంగా ఉంచాలన్నారు. డిప్యూటీ డెమో దేవశిరోమని మాట్లాడుతూ ,స్కాన్ సెంటర్స్ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం యొక్క పోస్టర్స్, బ్యానర్లు కనపడేలా అంటించాలి,ఆరోగ్యశ్రీ అనుమతి పొందిన ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ లో లభించే సేవలపై ఉన్న పోస్టర్లు ప్రజలకు కనపడేలా ఉంచాలి.మరియు ఆరోగ్య మిత్రలు షిఫ్ట్ పద్దతిలో అందుబాటులో ఉండాలని ప్రస్తుతం బాల,బాలికల నిష్పత్తి 934 ఉందని అన్నారు..మందులకు ఫార్మసీ లో కూడా బిల్ ఇవ్వాలని, స్కాన్ చేయించుకున్న వారికి కూడా బిల్ ఇవ్వాలని ఆదేశించారు.మదనపల్లె డివిజన్ డిప్యూటీ డి.ఎమ్. హెచ్.ఓ డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రతీ ప్రయివేటు ఆస్పత్రి,ల్యాబ్, స్కాన్ సెంటర్ తప్పకరిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.డి.ఎస్.ఒ.కరీముల్లా మాట్లాడుతూ రోజు వారీ ఆస్పత్రిలో ఓ.పి.వివరాలు, ఐ. పి.వివరాలు, కాన్పులు, అబర్షన్స్ ,సిజేరియన్ ప్రసవాలు,మాతా శిశు సంరక్షణ సేవలు ,కుటుంబ నియంత్రణ పద్ధతులు, ల్యాబ్ టెస్ట్ లు,జనన,మరణాలు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు.జిల్లా అంటువ్యాధుల పర్యవేక్షకులు వెంకటేష్ మాట్లాడుతూ నమోదు అవుచున్న అంటువ్యాధులు అనగా వైరల్ జ్వరాలు, టిబి,కామెర్లు,అతిసార వంటి వాటి వివరాలు ఐ. హెచ్.ఐ. పి.పోర్టల్ ,ఆప్ లో అప్లోడ్ చేయాలని అసంక్రమిత వ్యాధుల వివరాలు అనగా షుగర్,బి.పి,పెరలసిస్,థైరాయిడ్ ,గుండెజబ్బు, పక్షవాతం వంటి వ్యాధుల వివరాలు రోజువారీ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు.స్కాన్ నిర్వహించిన గర్భవతుల వివరాలు పి.సి.పి.ఎన్. డి.టి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మరియు పై వివరాలు అన్నిటికి ఫిసికల్ కేస్ షీట్లు (%ట% రిపోర్ట్స్)ఫైల్ చేయాలని ఆన్లైన్ లో పొందుపరచే రిపోర్టు అన్నియు హార్డ్ కాపీలు నిల్వ ఉంచాలని తెలిపారు. ఇప్పటికే పి.హెచ్.సి లు మరియు యు.పి.హెచ్.సి ల ద్వారా వారి పరిధిలోని ఆస్పత్రుల,ల్యాబ్స్, స్కాన్ సెంటర్స్ వివరాలు సేకరించామని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి ఇప్పటికే తాకీదులు ఇచ్చామని వారు నిర్దేశించిన గడువు లోపు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం తో పాటు ఆన్లైన్ లో కూడా అప్లై చేసుకోవాలని ఆదేశించారు.జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ ఓ.పి లో నమోదు అయ్యే జ్వరాల వివరాలు రోజువారీ ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. నెల,నెలా ప్రయివేటు ఆస్పత్రుల రెపోర్టులు పర్యవేక్షణ కు గాను డివిజన్ స్థాయిలో కమిటీలు వేస్తున్నామని వారు చెక్ లిస్ట్ ప్రకారం తనిఖీ చేసి రిపోర్టు ఉన్నతాధికారులకు అందచేస్తారని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎన్. జి.ఓ.నిర్వాహకులు లలిత,మదనపల్లె డివిజన్ పరిధిలోని ప్రయివేటు ఆస్పత్రుల వైద్యులు, స్కాన్ సెంటర్,ల్యాబ్,డియాగ్నోస్టిక్స్ నిర్వాహకులు హెల్త్ ఎడ్యుకేటర్స్ మహమ్మద్ రఫీ,రాజగోపాల్, ఉష,సిబ్బంది అమర,గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయండి

## విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు రాఘవరెడ్డి





రాయచోటి ఫిబ్రవరి 20 తరణం ప్రతినిధి మార్చి నెలలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు రాఘవరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రాయచోటి పట్టణంలోని మాసాపేటలో గల సాయిశుభ కళ్యాణ మండపంలో మండల విద్యాశాఖ అధికారులు,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన

ఉపాధ్యాయులు అందరూ బాధ్యతగా వ్యవహరించి విద్యార్థులను తమ బిడ్డలుగా భావించి వారిని త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు అలాగే విద్యాశాఖ పరంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని రకాల పథకాల గురించి అవగాహన కల్పించి సమస్తవంతంగా అమలు చేయాలన్నారు.అలాగే విద్యార్థుల సౌకర్యం ప్రభుత్వం అందిస్తున్న ఐఐపి,ట్యాబ్స్ ను ప్రతి విద్యార్థి బాగా ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పబ్లిక్ పరీక్షలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడమే కాకుండా ఉత్తీర్ణత శాతం పెరిగేలా చూడాలన్నారు.అనంతరం అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అన్నమయ్య జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపే విధంగా విద్యార్థులను తయారు చేయాలన్నారు. అలాగే టి ఎ ఆర్ ఎల్,ఎల్ఐపి ప్రోగ్రాం లను విజయవంతంగా నిర్వహించాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.అనంతరం మదనపల్లె ఉపా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిష్ఠా,టీపిడి కోర్సులను వీక్షిస్తూ వృత్తిలో నైపుణ్యత పొందాలన్నారు.ఈ ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షల తో పాటు ఎన్నికల విధులు కూడా ఉండడం వలన ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.అనంతరం డిసిఇబి సెక్రటరీ నాగముని రెడ్డి మాట్లాడుతూ ఏడాది ఫెయిల్ అయిన విద్యార్థులందరి చేత పరీక్ష ఫీజు కట్టించడం జరిగిందని,వారందరినీ పరీక్షకు తప్పని సరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవడమే కాకుండా వారిలో ఉత్తీర్ణత శాతం పెరిగేలా చూడాలన్నారు.అనంతరం ఓపెన్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సమాంతరంగా ఓపెన్ స్కూల్ పరీక్షలను కూడా కట్టుదిట్టంగా నిర్వహిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా ఏఎంఓ రామకృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పదవ తరగతి ఫలితాలపై జిల్లా నివేదికను అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఈఓ కార్యాలయ ఏడి ప్రసాద్ బాబు,అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు,మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్,కస్తూర్బా గాంధీ పాఠశాలల ఎస్.ఓ లు,ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 130 చంద్రన్న సంక్షేమ పథకాలు రద్దు చేసిన జగన్ రెడ్డి..

## హామీల అమలుపై సీఎం బహిరంగ చర్చకు రావాలని సవాల్. టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్.



మదనపల్లె ఫిబ్రవరి 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాష్ట్రం లో నవరత్నాలు నవమోసాలయ్యాయిని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ఆరోపించారు. మంగళవారం స్థానిక అంగళ్ళు టిడిపి కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న హామీపై మాట తప్పారని విమర్శించారు. అబద్ధాలు చెబుతూ సీఎం సీటు విలువ దిగజార్చుతున్నారన్నారు. సంక్షేమ పథకాలకు సవాలక్ష ఆంక్షలు నిజం కాదా, 99 శాతం హామీల అమలు నిజమైతే పెద్ద మనుషుల సమక్షంలో బహిరంగ చర్చకు రావాలని కోరారు. అన్న క్యాంటీన్, చంద్రన్న బీమా లాంటి 130 సంక్షేమ పథకాలు రద్దు చేసిన జగన్ రెడ్డి దే నని పేర్కొన్నారు. చంద్రన్న బీమా, విదేశీ విద్య, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, అన్నదాతసుఖీభవ, పసుపు కుంకుమ, పెండ్లి కానుకలు, పండుగ కానుకలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, బీసీభవనాలు, ఆదరణ తదితర చంద్రన్న సంక్షేమ పథకాలు రద్దు చేశారని నిప్పులు చెరిగారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సబ్ ప్లాన్ నిధులు రూ. లక్ష కోట్లు దారి మళ్లించింది నిజం కాదా అని ప్రశ్నించారు. 99 శాతం హామీల అమలు పచ్చిఅబద్ధమని, హామీల అమలుపై మాట తిప్పిన సీఎం బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచమన్న హామీపై మాట మార్చారని, 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై న, సీపీఎస్ రద్దు హామీపై మాట తప్పారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట రమణ రెడ్డి, శివ, కేసి రామచంద్ర, శివా రెడ్డి, బొగ్గ భాస్కర్, జీవ రత్నం, లక్ష్మన్న ,శంకర్ రెడ్డి, రాజారెడ్డి, రవి యాదవ్, మునింద్ర, రాజు,బాబు లు పాల్గొన్నారు.

# వేంపల్లిలో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం



కడప, ఫిబ్రవరి 20(తరణంవిలేకరి)వేంపల్లి లోని డివి సుబ్బారెడ్డి మెడికల్ స్టోర్స్ లో బుధవారం ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ వై.ప్రమోద తెలిపారు. మంగళవారం మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేంపల్లి మండలం పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంతాన లేమి తో బాధపడుతున్న దంపతులు ఈ శిబిరానికి రావాలని సూచించారు. ఈ శిబిరానికి విచ్చేసే వారికి డాక్టర్ కన్సల్టేషన్ ఉచితమన్నారు. మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో 30 రోజులపాటు ఉచిత కన్సల్టేషన్ ఉంటుందన్నారు. ఉచిత కౌన్సిలింగ్ తో పాటు నాకు సలహాలు సూచనలు అందించడం జరుగుతుందన్నారు. మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో ఐవిఎఫ్, ఐయుఐ, ఇక్సీ తదితర వైద్య చికిత్సలు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహిస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరానికి రాదల్చినవారు 7995629110 అనే సెల్ నెంబరు ను సంప్రదించాలని ఆమె కోరారు

# ప్రత్యేక వార్షిక బడ్జెట్ 2024-25 ఎజెండాలో పొందుపరిచిన ప్రతిపాదనలకు కౌన్సిల్ ఆమోదం

## కమీషనర్ జ్యోతి రెడ్డి, చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి






పఠాన్ చేరు, ఫిబ్రవరి 20 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ పురపాలక సంఘ కార్యాలయంలో తుమ్మల పాండురంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ ఏ.జ్యోతి రెడ్డి ఏర్పాటు చేసిన 2024-25 ఆర్థిక సంవత్సర పురపాలక ప్రత్యేక వార్షిక బడ్జెట్ సమావేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బి.చంద్రశేఖర్ అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు), సమావేశంలో పాల్గొన్న వైస్ చైర్మన్ నందారం నర్సింహ గౌడ్, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు ఈ క్రింది బడ్జెట్ ఎజెండాలో పొందుపరిచిన ప్రతిపాదనలను కౌన్సిల్ ఆమోదించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి అమీన్ పూర్ పురపాలక వార్షిక సాధారణ అంచనా బడ్జెట్ మొత్తం 5578.30 లక్షలు. అందులో పన్ను రాబడి నుండి 2800.00 లక్షలు, పన్నేతర రాబడి క్రింద 2778.30 లక్షలు,2023-2024 ఆర్థిక సంవత్సరాంతనికి మిగులు 60.71 లక్షలుగా అంచనా వేయడం జరిగింది. తెలంగాణ పురపాలక సంఘ చట్టం 2019, సెక్షన్ 107, 108 ప్రకారము పైన తెలుపబడిన పురపాలక సంఘం మొత్తం సొంత ఆదాయముల నుండి చార్జ్ డ్ వ్యయాలకు(తప్పని సరి పద్దులకు) అనగా పొరుగు సేవల ఉద్యోగుల జీత భత్యాలకు 900.00 లక్షలు, పారిశుధ్య నిర్వహణ ఖర్చులకు 535.00 లక్షలు, కరెంటు బిల్లులకు 90.00 లక్షలు, ఋణ వాయిదాల చెల్లింపులకు 30.00 లక్షలు, పది శాతం నిధులను హరిత హారం పనులకు 557.80 లక్షలుగా చూపడం జరిగింది. ఆవిధముగా చార్జ్ డ్ వ్యయాలకు మొత్తం 2112.80 లక్షలుగా కేటాయించడం జరిగినది. వాటితో పాటు ఇతర నిర్వహణ ఖర్చులకు 487.10 లక్షలుగా కేటాయించడం జరిగింది. అదే విధముగా పైన తెలిపిన తప్పని సరి పద్దులకు కేటాయింపులు పోను మిగిలిన పురపాలక సంఘ సొంత నిధులలో (1/3) ఒకటి బై ముడవంతు నిధులను అనగా 992.83 లక్షలను పురపాలక సంఘం లోని అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాలు, మైనారిటీ, మురికి వాడల ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం జరిగినది. మిగిలిన పురపాలక సంఘ నిధులను పార్కులు, వైకుంఠ దామాల అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణము, సమీకృత సంతల అభివృద్ధి, జంతువధ శాలల నిర్మాణము, శాస్త్రీయ పద్ధతిలో డంపు యార్డుల నిర్వహణకు, వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు 1930.00 లక్షలను ఇతర మూలధన వ్యయాలకు కేటాయింపులు చేయడం జరిగింది. 60.71 లక్షలను అంచనా మిగులుగా చూపటం జరిగింది. అదే విధముగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రాంటు ల రూపంలో 369.91 లక్షలుగా వచ్చుటకు అంచనా వేయటం జరిగింది. బి. చంద్రశేఖర్ అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ..పురపాలక చట్టం 2019 ని అనుసరించి సెక్షన్ 107, 108 ప్రకారం పురపాలక బడ్జెట్ ను రూపొందించడం, ఆదాయ వ్యయాలకు సంబంధించి బడ్జెట్ లో పొందుపరచడం జరుగుతుందని కౌన్సిల్ సమావేశంలో తెలియజేసారు. పురపాలక సంఘం ఏర్పడిన నుండి గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ కౌన్సిలర్ లు అమీన్ పూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు వారి యొక్క పూర్తి సహాయ సహకారాలను అందిస్తున్నారని, కౌన్సిలర్ లు తమ తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటవెంటనే పరిష్కరించే దిశగా కౌన్సిల్ తోడ్పాటు చేయడం జరుగుతుందని అమీన్ పూర్ పురపాలక అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని చైర్మన్ తెలియజేసారు. ఈ సమావేశంలో మున్సిపల్ డీఈఈ వెంకటరమణ, ప్రవీణ్, వెంకటరామయ్య, రాజు అకౌంటెంట్, ఎలక్ట్రికల్ ఏఈ లు వెంకటరమణ, మణికంఠ, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న.. చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, ఫిబ్రవరి 20 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్టపై గల సాయిబాబా దేవాలయం ఎనిమిదవ వార్షికోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్ కృష్ణ, బోయిని బాలమణి బాలరాజ్, మంజుల ప్రమోద్ రెడ్డి, బిజిలి రాజు, కొల్లూరి చంద్రకళ గోపాల్, మాధవ రెడ్డి, కొల్లూరి మల్లేష్, కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యునుస్, చౌటకూరి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరు యాదగిరి, తుమ్మల ప్రతాపరెడ్డి, తుమ్మల దేవేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నల్ల మాధవరెడ్డి, నల్ల గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి చికిత్సలు




ఖానాపూర్ ఫిబ్రవరి 20(తరణం బ్యూరో) ఖానాపూర్ పట్నంలోని అమూల్య ఐ కేర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు కంటి చికిత్సలు అనంతరం ఆపరేషలు ఉచితంగా జరిపిస్తామని కంటి వైద్య సహాయకులు వై. భీమ్రావు తెలిపారు స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాదుల వెంకటస్వామి సభ్యులు కారింగులవెంకటేశ్వర్లు సంజీవరావు అమూల్య ఐ కేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పురాతన భవనము పై ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం పట్టించుకోని..అధికారులు




శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల గుల్మోహర్ పార్క్ కాలనీ పక్కన ప్రధాన రహదారికి అనుకొని రావుస్ స్కూల్ పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా మూడు అంతస్తుల పురాతన భవనం పైన అదనంగా అంతస్తులు వేస్తున్నారు పాత భవనంపైన ఇలా అనుమతులు లేకుండా అంతస్తులు వేయడంతో జిహెచ్ఎంసికి భారీ గండి పడుతుంది నష్టం జరుగుతుంది భవనము పురాతనంగా ఉండడంతో బరువు ఎక్కువై ఏమైనా ప్రమాదాలు జరిగినచో చాలామందికి అమాయకులకు ప్రమాదాలు జరుగ వచ్చు, ఇప్పటికైనా జిహెచ్ఎంసి కిందిస్థాయి ఉద్యోగులు పరిశీలించి వారిపై అధికారులకు తెలియపరచి అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని జిహెచ్ఎంసి అధికారులకు అక్రమ కట్టడం జరుగుచున్న స్లాబ్ వేయడానికి చెక్క కొడుతున్నారు అనిప్రజలు, సోషల్ వర్కర్స్ తెలియపరిచినచో వారు చర్య తీసుకొని అక్రమ కట్టడాన్ని నిలిపివేసినచో ఎవరికి నష్టం కలగదు, అక్రమ కట్టడం పూర్తిగా స్లాబులు వేసి ఇటిక గోడలు పెట్టుకున్న తర్వాత వెళ్లి హడావిడిగా అక్రమ కట్టడాన్ని కూల్చివేయడంతో చాలా మందికి నష్టం వాటిల్లుతున్నది వీరు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం వలననే, అమాయకులైన ప్రజలకు నష్టం జరుగుచున్నది ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించినచో ఎవరికీ నష్టం జరగదు అధికారులు అక్రమ కట్టడంపై చర్యల తీసుకోవాలని, ప్రజల కోసం ప్రజల పక్షాన కోరుచున్న మిద్దెల మల్లారెడ్డి.

# సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్న ఎం ఎల్ ఏ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొన్న మంత్రి సీతక్క



ఖానాపూర్ ఫిబ్రవరి 20(తరణం బ్యూరో) వరంగల్ జిల్లామేడారాం జాతరలోఆదివాసిల ఆరాధ్య దైవతలు సమ్మక్క సారలమ్మలను ఖానాపూర్ ఎమ్మెల్యే ఎడమ బొజ్జు తన కుటుంబ సభ్యులతో వనదేవతల్లి దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో పాల్గొన్నారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే బెల్లంతో తులాభారం చేసుకొని మొక్కలు తీర్చుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోశాలతో , పాడి పంటల తో మెలగాలని సమ్మక్క సారలమ్మను వేడుకున్నాట్లు బొజ్జు పటేల్ తెలిపారు

# కార్మికుల శ్రమదానన్ని దోచుకుంటున్న కాంట్రాక్టర్ లు

## ఐఎన్టీయుసి..అధ్యక్షులు శివసాయి



పఠాన్ చేరు, ఫిబ్రవరి 20 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని బొల్లారంలోని పరిశ్రమలో పనిచేసే కార్మికుల శ్రమదానన్ని కాంట్రాక్టర్ లు దోచుకుంటున్నరు అని బొల్లారం ఐఎన్టీయుసి అధ్యక్షులు జె.శివసాయి తీవ్రంగా ఖండించారు. పారిశ్రామిక వాడాలోని ఎ పరిశ్రమ లోనైనా కార్మికులు ఒక్క రోజు పనిచేసిన వాళ్ళ జీతం అందచేయ్యాలని బొల్లారం ఐఎన్టీయుసి అధ్యక్షులు జె.శివసాయి కాంట్రాక్టర్ లను కోరారు. పరిశ్రమల్లో ఇలా ఒకటి, రెండు, మూడు, ఇలా పది రోజులు పనిచేసి పరిశ్రమకు వేళ్ళని కార్మికుల శ్రమదానన్ని కాంట్రాక్టర్ లు దోచుకుంటున్నారని జె. శివసాయి మండిపడ్డారు. ఇప్పటినుండి ఇలా కార్మికుల శ్రమాదానన్ని దోచుకోకుండా కార్మికులు ఒక్కరోజు పనిచేసిన వాళ్ళ జీతన్ని వాళ్లకు అందచేయాలనీ కాంట్రాక్టర్ లకు విజ్ఞప్తి చేసారు. ఒకవేళ కార్మికుల జీతన్ని వాళ్లకు అందచేయని కాంట్రాక్టర్ లు ఎవరైనా సరే కార్మికులను ఇబ్బంది పెడితే వాళ్లపై పరిశ్రమ దృష్టికి తీసుకెళ్లి వాళ్ళ కాంట్రాక్టర్ రద్దు చేసే విధంగా పోరాడుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ లు వాళ్ళ పనితీరుని మార్చుకొని కార్మికుల జీతన్ని వాళ్లకు అందచేయాలనీ వాళ్లకు బొల్లారం ఐఎన్టీయుసి అధ్యక్షులు జె.శివసాయి కాంట్రాక్టర్ లపై దృష్టి పెట్టాలని కంపెనీ యాజమానులని కోరారు.

# అభివృద్ధి బాధ్యత మాదే, ఏ సమస్యలు అయిన పరిష్కారానికి కృషి చేస్తాం

## క్రీడలపై గత ప్రభుత్వం నిర్లక్ష్యపై కౌన్సిల్ లో ప్రశ్నించిన..వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (తరణం ప్రతినిధి):జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి జీహెచ్ఎంసి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై ఇప్పటికే ఇంచార్జి మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగు తుందని, పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అన్యాక్రాంతం అవుతున్న పార్క్ స్థలాలను కాపాడే బాధ్యత మేయర్, కమిషనర్ తీసుకోవాలని ఈ సందర్భంగా విన్నవించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఇప్పటికే వారి సమస్యలను అధికారుల దృష్టికి జరిగిందని, ఇప్పటికైనా స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని నగర్ మేయర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గడవులోపు ఇంటి పన్ను చెల్లించాలి కమిషనర్ మనోహర్



ఖానాపూర్ ఫిబ్రవరి 20(తరణం బ్యూరో) గడువులోపు ఇంటి పన్నులు చెల్లించాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ప్రకటనలో తెలిపారు పన్ను చెల్లించడం ఆలస్యమైతే వడ్డీ కట్టవలసి ఉంటుందని అన్నారు మార్చి 31 లోపు పన్నులు చెల్లించినట్లయితే ఎలాంటి అపరాధ వడ్డీ పడకుండా ఆర్థిక సంవత్సరంలో పెరిగే బకాయి హెచ్చ కాకుండా ఉంటాయని అన్నారు కార్యాలయం లోని కౌంటర్ వద్ద బిల్ కలెక్టర్లకు అందజేసి రసీదు తప్పనిసరిగా పొందాలని దీంతోపాటు నీటి వ్యాపార వాణిజ్య ప్రకటన ట్రేడ్ లైసెన్సు టాక్స్ ల పనులు కూడా చెల్లించాలని కమిషనర్ గౌడ్ తెలిపారు

21.02_Thur-Tharanam 1-8.qxd 2/20/2024 7:51 PM Page 6



# పెద్ద తాండ జమ్లా తాండాలను సందర్శించిన ఎమ్మార్వో



(మెదక్ జిల్లా) ఫిబ్రవరి 20 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధిలోని పెద్ద తాండా, జేమ్లా తాండా ను మంగళవారం రోజు మండల తహసీల్దార్ షేక్ కరీం సందర్శించారు. గ్రామ పంచాయతీ కి సంబంధించిన బోరు మోటార్ కాలి పోవడం తెలుసుకుని మోటారు ను త్వరితగతిన మరమ్మత్తు చేయించాలని పెద్ద తాండా పంచాయితీ కార్యదర్శి బాలు కు సూచించారు. బోరు మోటార్ మరమ్మత్తు అయ్యేవరకు టాంకర్ల ద్వారా వల్లూరు నర్సరీ నుంచి హరితహారం చెట్లకు నీటిని అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం జేమ్లా తాండా వాసులను నీటి వసతుల గురించి వాకబు చేశారు. నీటి సరఫరా లో కొన్ని సమస్యలు ఉన్నాయని తాండా ప్రజలు తహసీల్దార్ కు తెలుపగా, నీటి సమస్యలను పరిష్కరిస్తామని సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ బాటలో నడవాలి

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ ఫిబ్రవరి 20(తరణం బ్యూరో)సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంబ,రామారావు మహారాజ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ప్రతి ఒక్కరూ చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం లంబాడాల అభివృద్ధి అన్ని విధాలుగా కృషి చేస్తుందని పేర్కొన్నారు.ప్రతి యేటా సేవాలాల్ మహారాజ్ జయంతి

ఉత్సవాలను ప్రభుత్వమే నిర్వహిస్తుందన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా లంబాడాలు వరకట్నం తీసుకుంటున్నారని అన్నారు.ఈ వరకట్నంను బ్యాన్ చేయాలని అన్నారు.లంబాడాలు ఎదురుకుంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి



పరిష్కరించేలా చర్యలు చెపడతామన్నారు.అనంతరం సేవాలాల్ జయంతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

# బిజెపి హఠావో దేశ్ బచావో....

## సిపిఎం





కడప ఫిబ్రవరి 21 (తరణం విలేకరి)మతోన్మాద బిజెపి,బిజెపి హఠావో దేశ్ బచావో...సిపిఎం మతోన్మాద బిజెపి, దానికి మద్దతునిచ్చే టిడిపి- జనసేన కూటమి, నిరంకుశ వైసిపిలకు వ్యతిరేకంగానేడు విజయవాడలో - యం .బి. విజ్ఞానకేంద్రం-రాష్ట్ర సదస్సు లో కడప జిల్లా సిపిఎం నాయకులు కామనురు శ్రీనివాసులురెడ్డి, జి.శివకుమార్, కె. సత్య నారాయణ,బి సునిల్ కుమార్,వి.శివకుమార్,అర్, నరసింహలు స్వాతి, లక్ష్మీ దేవి, కార్యకర్తలు పాల్గొన్నారు సదస్సు ముఖ్యం అతిధి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఒకవైపు మతోన్మాద బిజెపి నేతృత్వ ఎన్డిఎ, దానికి వ్యతిరేకంగా మరోవైపు ఇండియా. బ్లాకు పార్టీలు తలపడనున్నాయి. ఇప్పటివరకు రాష్ట్రానికి ద్రోహం చేసి ప్రజల తిరస్కారానికి గురైన మతోన్మాద బిజెపి, టిడిపి, జనసేన కూటమి తోడ్పాటుతో ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో తిష్టవేయడానికి దుష్టపన్నాగం పన్నుతున్నది. రాష్ట్రంలో బిజెపిని ఓడించడమంటే దానికి కొమ కి కొమ్ముకాస్తున్న టిడిపి జనసేన కూటమి, నిరంకుశ వైసిపిని ఓడించడమే. రాష్ట్రంకోసం, రాజ్యాంగ పరిరక్షణకోసం, సామాజిక న్యాయంకోసం, మతసామరస్యం కోసం వామపక్ష లౌకిక శక్తులను బలపర్చాలని ఈ సదస్సు రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నది.గత 10 ఏళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ, ఇస్రో లాంటి ప్రతిష్ఠాత్మకమైన సంస్థలను కూడా ప్రైవేటుకు అప్పగిస్తున్నది. దీనివల్ల దేశంలో ఆర్థిక స్వావలంబన దెబ్బతినడమేకాక సామాజిక న్యాయం పూర్తిగా దెబ్బతింటుంది. కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలవల్ల దేశ సంపదలు అదానీ, అంబానీలకు దోచిపెట్టారు. ధరలు, పన్నులు పెంచి ప్రజలపై భారాలు మోపింది. మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని అమలుపరచకుండా. నిరుద్యోగులను వీధులపాలు చేసింది.రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం బిజెపి దారిలోనే ప్రజలపై భారాలు మోపుతున్నది. నిరంకుశంగా ప్రజావ్యతిరేక పాలన చేస్తున్నది. ప్రజా ఉద్యమాలపై నిర్బంధం ప్రయోగిస్తున్నది. ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్నది. ఇలాంటి వైసిపికి గద్దెపై కూర్చునే హక్కులేదు. గత టిడిపి పాలన కూడా ఇందుకు భిన్నంగా లేదు.ఈ నేపథ్యంలో మన రాష్ట్రంలో రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన వ్యవస్థలను (ఆర్బిఐ, ఈసి, ఈడి, సిబిఐ కడకు న్యాయవ్యవస్థతో సహా) తమ ఆధీనంలోకి తెచ్చుకుని సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్న బిజెపిని, దానికి వంతపాడుతున్న పార్టీలను ఓడించాల్సిన అవసరం ఉంది. కేంద్రం గవర్నర్ల ద్వారా రాష్ట్రాలపై పెత్తనం చేయడం ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలుగుతుంది.ఈ నేపథ్యంలో వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక పార్టీలన్నీ ఐక్యంగా నిలబడి బిజెపితో జతకడుతున్న టిడిపి, జనసేనలనుబీ వైసిపిని ఓడించి, లౌకిక శక్తులను బలపరచాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణానికి, పునరావాసానికి నిధులు, విశాఖ రైల్వేజోన్, ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ, కడప స్టీల్ ప్లాంటు నిర్మాణం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, కృష్ణపట్నం, గంగవరం పోర్టుల ప్రైవేటీకరణ ఇలా అన్నింటి విషయంలో ద్రోహం చేసిన బిజెపిని, దాన్ని బలపరుస్తున్న పార్టీలను రాబోవు ఎన్నికల్లో దూరం పెట్టాల్సిన చారిత్రక అవసరం నేడు ఉంది. వీటి సాధనలకు కృషిసల్పుతూనే రాజకీయంగా ఆ పార్టీలను ఎండగట్టాలి.ఈ కర్తవ్య నిర్వహణలో రాష్ట్ర ప్రజలంతా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రజాతంత్ర, లౌకికవాదులు, సంస్థలు ముందుకొచ్చి రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడాలని కోరుతున్నాము.

దానికి మద్దతునిచ్చే టిడిపి- జనసేన కూటమి, నిరంకుశ వైసిపిలకు వ్యతిరేకంగానేడు విజయవాడలో - యం .బి. విజ్ఞానకేంద్రం-రాష్ట్ర సదస్సు లో కడప జిల్లా సిపిఎం నాయకులు కామనురు శ్రీనివాసులురెడ్డి, జి.శివకుమార్, కె. సత్య నారాయణ,బి సునిల్ కుమార్,వి.శివకుమార్,అర్, నరసింహలు స్వాతి, లక్ష్మీ దేవి, కార్యకర్తలు పాల్గొన్నారు సదస్సు ముఖ్యం అతిధి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఒకవైపు మతోన్మాద బిజెపి నేతృత్వ ఎన్డిఎ, దానికి వ్యతిరేకంగా మరోవైపు ఇండియా. బ్లాకు పార్టీలు తలపడనున్నాయి. ఇప్పటివరకు రాష్ట్రానికి ద్రోహం చేసి ప్రజల తిరస్కారానికి గురైన మతోన్మాద బిజెపి, టిడిపి, జనసేన కూటమి తోడ్పాటుతో ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో తిష్టవేయడానికి దుష్టపన్నాగం పన్నుతున్నది. రాష్ట్రంలో బిజెపిని ఓడించడమంటే దానికి కొమ కి కొమ్ముకాస్తున్న టిడిపి జనసేన కూటమి, నిరంకుశ వైసిపిని ఓడించడమే. రాష్ట్రంకోసం, రాజ్యాంగ పరిరక్షణకోసం, సామాజిక న్యాయంకోసం, మతసామరస్యం కోసం వామపక్ష లౌకిక శక్తులను బలపర్చాలని ఈ సదస్సు రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నది.గత 10 ఏళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ, ఇస్రో లాంటి ప్రతిష్ఠాత్మకమైన సంస్థలను కూడా ప్రైవేటుకు అప్పగిస్తున్నది. దీనివల్ల దేశంలో ఆర్థిక స్వావలంబన దెబ్బతినడమేకాక సామాజిక న్యాయం పూర్తిగా దెబ్బతింటుంది. కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలవల్ల దేశ సంపదలు అదానీ, అంబానీలకు దోచిపెట్టారు. ధరలు, పన్నులు పెంచి ప్రజలపై భారాలు మోపింది. మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని అమలుపరచకుండా. నిరుద్యోగులను వీధులపాలు చేసింది.రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం బిజెపి దారిలోనే ప్రజలపై భారాలు మోపుతున్నది. నిరంకుశంగా ప్రజావ్యతిరేక పాలన చేస్తున్నది. ప్రజా ఉద్యమాలపై నిర్బంధం ప్రయోగిస్తున్నది. ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్నది. ఇలాంటి వైసిపికి గద్దెపై కూర్చునే హక్కులేదు. గత టిడిపి పాలన కూడా ఇందుకు భిన్నంగా లేదు.ఈ నేపథ్యంలో మన రాష్ట్రంలో రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన వ్యవస్థలను (ఆర్బిఐ, ఈసి, ఈడి, సిబిఐ కడకు న్యాయవ్యవస్థతో సహా) తమ ఆధీనంలోకి తెచ్చుకుని సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్న బిజెపిని, దానికి వంతపాడుతున్న పార్టీలను ఓడించాల్సిన అవసరం ఉంది. కేంద్రం గవర్నర్ల ద్వారా రాష్ట్రాలపై పెత్తనం చేయడం ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలుగుతుంది.ఈ నేపథ్యంలో వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక పార్టీలన్నీ ఐక్యంగా నిలబడి బిజెపితో జతకడుతున్న టిడిపి, జనసేనలనుబీ వైసిపిని ఓడించి, లౌకిక శక్తులను బలపరచాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణానికి, పునరావాసానికి నిధులు, విశాఖ రైల్వేజోన్, ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ, కడప స్టీల్ ప్లాంటు నిర్మాణం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, కృష్ణపట్నం, గంగవరం పోర్టుల ప్రైవేటీకరణ ఇలా అన్నింటి విషయంలో ద్రోహం చేసిన బిజెపిని, దాన్ని బలపరుస్తున్న పార్టీలను రాబోవు ఎన్నికల్లో దూరం పెట్టాల్సిన చారిత్రక అవసరం నేడు

ఉంది. వీటి సాధనలకు కృషిసల్పుతూనే రాజకీయంగా ఆ పార్టీలను ఎండగట్టాలి.ఈ కర్తవ్య నిర్వహణలో రాష్ట్ర ప్రజలంతా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రజాతంత్ర, లౌకికవాదులు, సంస్థలు ముందుకొచ్చి రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడాలని కోరుతున్నాము.

# వైయస్సార్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫాలను సద్వినియోగం చేసుకోండి....

## జిల్లాలో 356 మందికి కళ్యాణమస్తు, షాదితోఫా కింద రూ.2కోట్ల 91 లక్షల నగదు అకౌంట్లో జమ...

## జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్




అన్నమయ్య ఫిబ్రవరి 20 (తరణం బ్యూరో)పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైయస్సార్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా కింద అక్టోబర్ - డిసెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 10,132 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ.78.53 కోట్ల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమానికి రాయచోటి కలెక్టరేట్లోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, పిడి డి ఆర్ డి ఏ సత్యనారాయణ, డిడి సోషల్ వెల్ఫేర్ జాకీర్ హుస్సేన్, వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి సందప్ప, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ... పేద కుటుంబాల తల్లిదండ్రులకు వారి పిల్లల పెళ్లిళ్లు ఆర్థిక భారం కాకూడదని, వారిని ఆర్థికంగా ఆదుకోవడం కోసం వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదితోఫా పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకాలు కేవలం ఆర్థిక సాయం కోసం మాత్రమే కాకుండా ఆడపిల్లలకు చదువు యొక్క విలువను కుటుంబాలకు తెలియజేసేందుకు కూడా ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధి పొందిన వారు, వారి గ్రామాలలో లేదా పట్టణాలలో పేద కుటుంబాలలో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లాలోని 356 మంది అర్హులకు సంబంధించి రూ. 2,91,15,000 రూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.కల్యాణ మస్తు, షాదీ తోఫా వివరాలు ఎస్సీ, ఎస్టీలు - రూ.1,00,000ఎస్సీ, ఎస్టీ కులాంతర వివాహం - రూ.1,20,000బీసీలు- రూ.50,000బీసీ కులాంతర వివాహం- రూ.75,000మైనారిటీలు - రూ.1,00,000వికలాంగులు - రూ.1,50,000గుర్తింపబడిన భవన నిర్మాణ కార్మికులు - రూ.40,000 అందించడం జరుగుతుంది.పలువురు లబ్ధిదారుల అభిప్రాయాలు (1) ముఖ్యమంత్రి గారికి రుణపడి ఉన్నాం. రాయచోటి మండలం తాటిమాయకుంట గ్రామానికి చెందిన నందిని మాట్లాడుతూ... ప్రభుత్వం నుండి కళ్యాణమస్తు సహాయం అందడం చాలా ఆనందంగా ఉందని, తమ కుటుంబానికి వివిధ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. జగనన్న అందిస్తున్న కళ్యాణమస్తు సాయం తమకు ఎంతో ఉపయోగకరమని, ముఖ్యమంత్రికి రుణపడి

ఉంటానన్నాన్నారు.భర్త: పవన్ కుమార్ తాటిమాయకుంట, రాయచోటి, అన్నమయ్య జిల్లా.(2) షాదీ తోఫా అందుకోవడం మా అదృష్టం రాయచోటికి చెందిన నజీమా మాట్లాడుతూ ... షాది తోఫా ద్వారా లబ్ధి పొందడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, తమ కుటుంబంలో వివిధ పథకాల ద్వారా ప్రభుత్వ సాయం అందుతుందన్నారు. భర్త: గౌస్, బేతల్ కాలనీ, రాయచోటి, అన్నమయ్య జిల్లా.3) షాది తోఫా మా కుటుంబానికి ఆసరా రాయచోటి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సుమియా మాట్లాడుతూ... షాది తోఫా పథకం తన కుటుంబానికి పెద్ద ఆసరాగా నిలుస్తుందని, ప్రభుత్వానికి కృతజ్ఞతలని తెలిపారు.

# ఘనంగా దివంగత మాజీ ఎమ్మెల్యే గాలివీటి విశ్వనాథరెడ్డి జన్మదిన వేడుకలు

అన్నమయ్య ఫిబ్రవరి 20( తరణం బ్యూరో) అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని వీరబల్లి మండలంలో దినంగత మాజీ ఎమ్మెల్యే గాలివీటి విశ్వనాథరెడ్డి 97వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నామని కుమారులు ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తన తండ్రికి ఎంతో మంచి పేరు ఉన్నదని ఆయన అడుగుజాడల్లో నిరంతరం నడుచుకుంటానని ఎంపీపీ తెలిపారు వికలాంగులకు వృద్ధులకు చేనేత కార్మికులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పేద ప్రజలకు తన తండ్రి ఎన్నో కుటుంబాల వారిని ఆదుకున్నాడని ఆయన గుర్తు చేశారు నిరంతరం తన తండ్రి ఆశయాలు మేరకు పేద ప్రజల ఆదుకుంటానని ఎంపీపీ తెలిపారు ఈ కార్యక్రమంలో వీరబల్లి మండలం వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# దేశానికే ఆదర్శం వాలంటరీ వ్యవస్థ...

## వైభవంగా శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో ఉత్తర ద్వార దర్శనం,గాయత్రీమాతా మహాయజ్ఞం.





కమలాపురం, ఫిబ్రవరి 20(తరణం విలేఖరి)కమలాపురం మండల పరిధిలోని శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీ మహాలక్ష్మి సమేత మోక్షనారాయణస్వామిని దర్శించుకునేందుకు వేకువజామునుంచే భక్తులు బారులుతీరారు .ఉదయం 10.00 గం.ల నుండీ శ్రీ అనపాటి నాగరాజు గురూజీ దివ్య ఆశీస్సులతో సిద్ధ సమాధి యోగ కడప శాఖ ఆధ్వర్యంలో పంచముఖి గాయత్రి మహాయజ్ఞం దిగ్విజయంగా అశేషజనవాహినితో ప్రారంభించి,చివరిగా పూర్ణాహుతితో యజ్ఞాన్ని ముగించారు .మాఘమాసంలో హరిహర దేవతామూర్తులు నిత్య కళ్యాణ మూర్తులుగా వెలసిన ఈ ఆలయంలో శుక్ల ఏకాదశికి ఉత్తర ద్వారా దర్శనం చేసుకోవటంతో పాటు,పంచముఖి గాయత్రీ మాత మహా యజ్ఞంలో పాల్గొనటం వల్ల సకల బాధలు,సమస్యలు, తొలగి మానవాలి అందరికి సుఖసంతోషాలతో,పాడిపంటలతో, అత్యంత శుభ ఫలితాలు చేకూరుతాయి. సాయంత్రం గరుడ వాహనంపై మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి వారిని మాడవీధులలో ఊరేగింపు నిర్వహించారు. మహాహారతి తరువాత ఆలయ ప్రధాన సేవకులు డా.కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో

ఉత్తర ద్వార దర్శనానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలతోపాటు,భోజనాలు ఏర్పాటు చేయండి జరిగింది.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండించండి

### -ఇటలీ ఫ్యూచర్ ఫుడ్ ఆర్గనైజేషన్ సీ ఈఓ సార రోవెర్సెస్ -




లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి,20 తరణం విలేఖరి చిన్నమండెం మండలం లోని మల్లూరు గ్రామం లో వర్షాధార పంటలు అయిన మామిడి తోటలో అంతర పంటలు, వరి, ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో పండించిన పంటలను ఇటలీ ఫ్యూచర్ ఫుడ్ ఆర్గనైజేషన్ సీ ఈఓ సార రోవెర్సెస్పరిశీలించారు . మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా చేస్తున్న ఏ గ్రేడ్ మోడల్ వాటి నుంచి వచ్చే ఆహార ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా ఆరోగ్య లాభాలను, హెచ్ పి. లెవెల్ పెరుగుదల కు ఆకుకూరల వల్ల రక్తహీనతను అధిగమించవచ్చుఅని పి హెస్ సి డాక్టర్ సునీత ద్వార తెలుసుకున్నారు. మండల పరిధిలోని ప్రకృతి వ్యవసాయ స్టాల్ ను పరిశీలించారు. చిన్నమండెం మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తొ సమావేశం నిర్వహించారు. , ఎపి ఏ0 రెడ్డెమ్మ మండల సమైక్య అధికారులతో సమీక్షించారు, ఎస్ హెచ్ జి, వి ఓ ల సభ్యులతో పరిచయాలు చేసుకొని ప్రకృతి వ్యవసాయ ద్వారా మంచి ఆరోగ్యము. మంచి వాతావరణం జీవన పరిమాణాలను స్త్రీ ఎదుగుదల ప్రముఖ్యత తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిపిఎం రామ కృష్ణ రాజు రైతు సాధికార సంస్థ , రాష్ట్ర కన్సల్టెంట్ సురేంద్ర రెడ్డి, జూ.పి.ఈ పవన్, ఎం టి ల్ చందు, ఎన్ ఫ్ ఏ బాష్కర్, ఏ పి ఏం రెడ్డెమ్మ , ఏం టి శ్రీనివాసులు, మార్కెటింగ్ ఏం టి పద్మావతి, మండల పాయింట్ పర్సన్ సుబ్రహ్మణ్యమాచారి మోడల్ మేకర్ లు, మెంటార్ లు , ఫార్మర్ సైంటిస్ట్ లు యూనిట్ ఇన్చార్జులు. ఐ సి ఆర్ పి లు రైతులు మహిళా సంఘ సభ్యులు మండల సిబ్బంది పాల్గొన్నారు

## గండి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం

### -ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, -ఛైర్మెన్ కావలి క్రిష్ణ తేజ



చక్రాయపేట ఫిబ్రవరి 20 ( తరణం విలేకరి)మండలంలోని గండి శ్రీ వీరాంజనేయ స్వామివారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఎర్రగుంట్ల జక్కు తులశమ్మ కుమారుడు చెన్న కృష్ణా రెడ్డి కోడలు లక్ష్మీ సుజాత 25,000 రూపాయలు, మైదుకూరు కీ.శే.యాపరాల వెంకటయ్య ధర్మపత్ని కీ.శే. లక్షుమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు అన్నయ్య కోడలు లక్ష్మి దేవి25,116 రూపాయలు, రాజంపేట నల్లపునేని కృష్ణయ్య ధర్మపత్ని మనోహరమ్మ కుమారుడు హరి ప్రసాద్ కోడలు సుమలత 20,116 రూపాయలు విరాళాలు ఇచ్చారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, ఛైర్మెన్ కావలి క్రిష్ణ తేజ తెలిపారు .వీరికి స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు .

### వాలంటీర్ల సేవలు అభినందనీయం... అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి






రాయచోటి ఫిబ్రవరి20 తరణం ప్రతినిధి సీఎం జగన్ తీసుకువచ్చిన సచివాలయ వాలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని దశరథరామిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 417 మంది వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష , స్థానిక ప్రజా ప్రతినిధులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ వాలంటీర్లకు సేవా వజ్ర,సేవా రత్న, సేవా మిత్ర మూడు కేటగిరీల్లో ప్రభుత్వం వరుసగా నాల్గవ ఏడాది అవార్డులుతో సత్కరిస్తోందన్నారు. వివక్ష ,అవినీతికి తావులేకుండా వాలంటీర్ల వ్యవస్థ పనిచేయాలని సూచించారు. గ్రామ, వార్డ్ వాలంటీర్లు తమ పరిధిలోని కుటుంభాలకు చేదోడు వాదోడుగా నిలిచి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందివ్వాలన్నారు. ఇంటింటి సర్వే, పెన్షన్ల పంపిణీ, యాప్ ల వినియోగం, నవరత్నాల అమలులో భాగస్వామ్యం, రేషన్ డోర్ డెలివరీ,పెన్షన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ కార్డు మంజూరులలో వాలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పురస్కారాలు తో వాలంటీర్లు స్ఫూర్తిగా పనిచేయాలని శ్రీకాంత్ రెడ్డి సూచించారు.రూ 2.55 లక్షల కోట్ల నిధులును వివిధ సంక్షేమ ఫలాలును రాష్ట్ర ప్రజలకు అందించిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా నియోజక వర్గంలో ఒక లక్ష కుటుంబాలతో నేరుగా తాము మమేకమయ్యామన్నారు.సంక్షేమం, అభివృద్ధి పనులు చేసింది కాబట్టే ధైర్యంగా ప్రజలను ఓట్లు అడిగే హక్కు వైఎస్ఆర్ సిపి కి ఉంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చెప్పిన దానికన్నా ఎక్కువగా సంక్షేమం, అభివృద్ధి పనులు చేసింది కాబట్టే ధైర్యంగా ప్రజలను ఓట్లు అడిగే హక్కు వైఎస్ఆర్ సిపి కి ఉందన్నారు. తాము గతంలో ఈ మంచి పనులు చేసాము..ఇప్పుడు వస్తే ఫలానా పనులు చేయబోతామని చెప్పకుండా, గతంలో ఓడిపోయాము, ఇప్పుడు తమకు ఓటు వేయండనని టిడిపి అడుగుచుండడం సిగ్గుగా ఉందన్నారు.ఈ ప్రభుత్వంలో ఫలానా పథకం మంచిది కాదని చెప్పే ధైర్యం ప్రతిపక్షానికి లేదన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలును 99 శాతానికి పైగా నెరవేర్చిన చరిత్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదేనన్నారు.జిల్లా కేంద్రం కావడం వరం.. జిల్లాకేంద్రం కావడం రాయచోటికి వరమన్నారు.రూ 100 కోట్ల నిధులతో 45 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి టెండర్ కూడా పిల్లవడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు.11 ఎకరాలలో జెడ్ పి కార్యాలయ నిర్మాణపు పనులు మొదలయ్యాయన్నారు.శాశ్విత భవనాల నిర్మాణాలుకు భూ కేటాయింపులు చేపట్టడం చారిత్రాత్మకమన్నారు.భూకేటాయింపుల వివరాలు... ఎస్ పి కార్యాలయం మరియు పరేడ్ గ్రౌండ్: 25 ఎకరాలు,జిల్లా కోర్ట్ మరియు పరిపాలన భవనాలు కు:10 ఎకరాలు, స్టేడియం:29 ఎకరాలు, పిజి కేంద్రం మరియు భవిష్యత్తు లో యూనివర్సిటీ అభివృద్ధికి:80 ఎకరాలు, కేంద్రీయ విద్యాలయం:5 ఎకరాలు, యునాని కళాశాల:10 ఎకరాలు, నగరవనం:80 ఎకరాలు, టూరిజం కన్వెన్షన్:4 ఎకరాలు, శిల్పారామం:12 ఎకరాలు, కలెక్టర్ బంగ్లా:5 ఎకరాలు,జేసీ బంగ్లా:2 ఎకరాలు, ఎస్ పి బంగ్లా:1.50 ఎకరాలు,డి ఎస్ పి కార్యాలయం మరియు బంగ్లా:2 ఎకరాలు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్:1.50 ఎకరాలు, స్టేట్ గెస్ట్ హౌస్:2 ఎకరాలు, సుద్దల వాండ్లపల్లె రహదారి మార్గంలో పార్క్ కు:3 ఎకరాలు, తిరుపతి నాయుడు కాలనీ లో పార్క్ కు:3 ఎకరాలు, టి టి డి కళ్యాణ మండపం:1.50 ఎకరాలు, షాదీఖానా కు 1.50 ఎకరాలు, బస్ స్టాండ్ ఆధునీకరణకు:30 సెంట్లును, గువ్వల చెరువు ఘాట్ లో డిస్ట్రిక్ట్ పోలీసు ట్రైనింగ్ సెంటర్ కు బీ40 ఎకరాలు కేటాయింపులు చేసుకోవడం జరిగిందన్నారు. పరిశ్రమల ఏర్పాటు దృష్ట్యా శిబ్యాల వద్ద 800 ఎకరాలు,సంబేపల్లె మండలంలో 500 ఎకరాల భూముల సేకరణకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పట్టణ పేదల కోసం నారాయణరెడ్డి పల్లె వద్ద 250 ఎకరాలలో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు,ప్రతి గ్రామంలో సచివాలయం,రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణాలుకు అవసరమైన భూ కేటాయింపులు చేసి భవనాల నిర్మాణాలను పూర్తి చేయడం జరుగుతోందన్నారు. ప్రతి గ్రామంలో కొత్త ఊర్ల నిర్మాణాల కోసం పేదల ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాలు కేటాయింపులు చేపట్టడం జరిగిందన్నారు.ధర్మానికి,అధర్మానికి జరుగుతున్న పోరాటంలో ధర్మానికి తోడుగా నిలవాలి.అభివృద్దే తమ విధానం.. శాంతి తమ నినాదం. ఇప్పుడు జరగనున్న ఎన్నికలు ధర్మానికి,అధర్మానికి మధ్య జరుగుచున్నాయన్నారు.ధర్మం వైపు సీఎం జగన్ ఉన్నారన్నారు.చంద్రబాబువైపు అధర్మం, దుష్టచతుష్టమయం

ఉన్నారన్నారని,చివరకు ధర్మమే గెలుస్తుందన్నారు. భూకబ్జాలు, ల్యాండ్ షెటిల్ మెంట్లు, పంచాయితీలు, రౌడీయిజాలు, అవినీతి, అక్రమాలు,ఎప్పుడూ చేయమని, వాటిని ప్రోత్సహించమని, రాళ్లు, బాంబులు వేయడం వంటివి తమ సంస్కృతి కాదన్నారు. నిస్వార్థంగా,ప్రజాస్వామ్య బద్దంగా వ్యవహరిస్తు న్నామన్నారు.అభివృద్దే తమ విధానమని,శాంతి తమ నినాదమన్నారు.ప్రజలే ఊపిరిగా..అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నా. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ఊపిరిగా, అభివృద్దే ధ్యేయంగా,ప్రాణం

ఉన్నతవరకు మరింత బాధ్యతతో, రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి నియోజక వర్గ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నా మన్నారు.ఎన్ టి ఆర్ కు వెన్నుపోటు పొడిచి పార్టీని చంద్రబాబు లాక్కున్నారు.ఎన్నికల మ్యానిఫెస్టోను ఆన్ లైన్ లో లేకుండా చేసిన చరిత్ర టిడిపి ది. పిల్లనిచ్చిన మామ ఎన్ టి ఆర్ కు వెన్నుపోటు పొడిచి, టి డి పి పార్టీని చంద్రబాబు లాక్కురన్నారు.అదే వైఎస్ జగన్ ప్రజలకిచ్చిన మాట కోసం సోనియాను ఎదిరించి మగాడిలా సొంతం గా పార్టీ పెట్టి ప్రజల ఆదరాభిమానాలు తో అధికారంలోకి వచ్చారన్నారు. అదే జగన్ కు,చంద్రబాబు కు ఉన్న తేడా అని తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టో ను ఆన్ లైన్ లో లేకుండా చేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు.ఇటీవలచంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టో అపద్దాల పుట్టగా ఉందన్నారు.1993బి1994 లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు మద్యపాన నిషేధం, 2 రూపాయల కిలో బియ్యం పథకాలు అమలు చేయగా,1995 లో చంద్రబాబు ఆ పథకాలును రద్దు చేసారని ఆయన గుర్తు చేశారు.1998 మహానాడులో ఎన్నో హామీలను గుప్పించి 1999 లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు చెప్పిన హామీలను నెరవేర్చలేదన్నారు.2013-2014 లో చెప్పిన హామీలను చంద్రబాబు అమలు చేయలేదన్నారు. జగన్ కు ప్రచార సారథులు ప్రజలే.జగన్ మళ్లీ సీఎం చేసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలి . జగన్ కు ప్రచార సారథులు ప్రజలు,అక్క చెల్లెమ్మలు, ప్రభుత్వ పథకాల లబ్ది దారులేనన్నారు. టిడిపి దగ్గర కౌరవ సైన్యం ఉందన్నారు. సీఎం జగన్ పద్మవ్యూహంలో చిక్కుకునే అభిమన్యుడు కాదని, అర్జునుడన్నారు. జగన్ కు కృష్ణుడి రూపంలో అక్క చెల్లెమ్మలలు,పేదలు,ప్రజలు ఉన్నారన్నారు.జగన్ మళ్లీ సీఎం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.ప్రతి వాలంటీర్ ను పేరు పేరునా పలుకరిస్తూ శ్రీకాంత్ రెడ్డి సన్మానం. ప్రతి వాలంటీర్ ను పేరు పేరునా పలుకరిస్తూ శ్రీకాంత్ రెడ్డి సన్మానం చేశారు.జగనన్న సైనికులుగా ఉన్నందుకు గర్విస్తున్నాం: వాలంటీర్లు.మా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నా మని పలువురు వాలంటీర్లు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ప్రజల చిరునవ్వులు, ఆశీర్వాదాలే న్మాకు కొండంత బలం. జగనన్న సైనికులుగా ఉన్నందుకు గర్విస్తున్నాం అని వాలంటీర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్, షబ్బీర్, ఆసీఫ్ అలీఖాన్, ఫయాజ్ అహమ్మద్,కొలిమి చాన్ బాష, రౌనక్,కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,పల్లా రమేష్, అన్నా సలీం, అల్తాఫ్, రియాజ్,బిసి సెల్ విజయ భాస్కర్,పార్టీ పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, ఇర్ఫాన్, పల్లా రమేష్,గౌస్ ఖాన్ పట్టణ జె సి ఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్,మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, భాస్కర్, నేలపాటి వెంకటేష్, సాలివాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, గంగిరెడ్డి,జావీద్, అమీర్ ,మున్సిపల్ ఆర్ ఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం...

### భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా ఈ ప్రభుత్వం చూడాలి. మానవ హక్కుల పరిరక్షణ సంస్థ గూడూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎన్. వెంకటరత్నం



నెల్లూరు ఫిబ్రవరి 20(తరణం బ్యూరో )రాప్తాడు వద్ద నిర్వహించిన సిద్ధం భహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైకాపా మూకలు దాడి చేయడం అత్యంత దుర్మార్గపు చర్య అన్ని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ గూడూరు డివిజన్ కార్యదర్శి ఎన్. వెంకటరత్నం పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం మాట్లాడుతూ..విది నిర్వహణలో ఉన్న పోటో గ్రాఫర్ పై దాడి చేయడం అత్యంత బాధాకరం అన్నారు.ప్రజాస్వామ్య వాదులు ఇలాంటి వాటిని తీవ్రంగా ఖండించాలి. భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకోవాలి. పోలీసులు కేసు నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం సమర్థనీయం కాదు , జర్నలిస్టుగా తమ వృత్తి ధర్మంలో భాగంగా రాజకీయ బహిరంగ సభలలో పాల్గొంటారు.జర్నలిజం వారి వృత్తి , దానిని రాజకీయ కోణంలో చూడడం సరికాదు . పని చేసే ఉద్యోగులపై దాడి చేయడం ఏ మాత్రం మంచిది కాదు. భవిష్యత్ లో ఇలాంటి దాడులు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం బాధ్యత వహించల్సి ఉంటుంది.

## ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు గోద్రెజ్ అలమారాలు, ఫ్యాన్లు వితరణ.

మదనపల్లె ఫిబ్రవరి 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణం స్థానిక బర్మా వీధి నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడు తున్న ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్ నకు కీర్తిశేషులు అమ్మిశెట్టి కొండయ్య, అమ్మిశెట్టి శ్రీనివాస్ కుమార్ ల జ్ఞాపకార్థంగా బాల బాలికలకు అవసరమైనటు వంటి సుమారు 45 వేల రూపాయల గోద్రెజ్ అలమారాలు, ఫ్యాన్లు మంగళవారం అమ్మిశెట్టి రెడ్డెమ్మ మరియు వారి కుటుంబ సభ్యులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ ఎంపీ ఆనందన్, ఎగ్జిక్యూటివ్ నెంబర్, ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ ఏ కృష్ణ చరణ్ , ప్రిన్సిపల్ ఏ కవితా రాణి, మరియు అమ్మిశెట్టి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడపిల్లకు ఆర్థిక పెన్నిధి.. కళ్యాణమస్తు, షాదీ తోఫా

**-తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి కల్యాణ మస్తు, షాది తోఫా పథకం లబ్ది మొత్తాన్ని..**
**లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసిన**
**రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**
**-5వ విడతగా జిల్లాలో 530 జంటలకు**
**రూ.4.32 కోట్లు మంజూరు**





కడప, ఫిబ్రవరి 20 (తరణం బ్యూరో): వైఎస్ఆర్ కల్యాణమస్తు, షాదీ తోఫా పథకం.. పేదింటి ఆడపిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే అపురూపమైన ఆర్థిక పెన్నిధి.. అని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్సార్ కళ్యాణ మస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం 5వ విడత ఆర్థిక సాయాన్ని.. తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా బటన్ నొక్కి.. లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ వీసి హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు.. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతిలు హాజరయ్యారు.ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. ఈ పథకానికి సంబంధించి వైఎస్ఆర్ జిల్లాలో వివాహం చేసుకున్న అర్హులైన 530 జంటలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 4,32,35,000 లను మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అతిథులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు, చదువును ప్రోత్సహించడం కోసం పదో తరగతి నిబంధనను అమలు చేస్తూ.. ఆడపిల్లల బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఏడాదిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ పథకానికి సంబంధించి అర్హులను ఎంపిక చేసి.. లబ్ధిదారులకు కళ్యాణమస్తు, షాదీ తోఫాలను పెళ్లినకుమార్తె తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు.అరులైన వారు పెళ్లి అయిన 60 రోజుల్లోపుద్వారా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనంతరం అధికారులు దరఖాస్తులను పరిశీలించి.. క్షేత్రస్థాయిలోనూ విచారించి అర్హుల జాబితాను ప్రకటిస్తారన్నారు. అలాగే, రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి. రామసుబ్బా రెడ్డి, డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్, సాంఘిక సంక్షేమ శాఖ, డీఆర్డీఏ, మెప్మా, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, లబ్ధి పొందిన వధూవరులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.పలువురు లబ్ధిదారుల అభిప్రాయాలు..షాదీ తోఫా సాయం.. ప్రభుత్వం ఇచ్చిన వారంమాకు ప్రభుత్వం నుండి షాదీ తోఫా సహాయం అందడం చాలా అందంగా ఉంది ఇది ప్రభుత్వం మాకు ఇచ్చిన వరం. మా కుటుంబంలో మా అర్హతలు బట్టి అన్ని రకాల ప్రభుత్వ పథకాలను అందుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నవరత్నాల పథకాలతో పుట్టిన పిల్లాడి నుంచి వృద్ధాప్య వయస్సు వరకు చాలామంది పేదలకు లబ్ధి చేకూరుతోంది. జగన్ సార్ అందిస్తున్న షాదీ తోఫా సాయం మా కుటుంబానికి ఎంతో ఉపయోగ పడుతోంది.

# కడప టిడిపి ఇంఛార్జి ఆర్ మాధవి సెల్ఫి చాలెంజ్....



కడప ఫిబ్రవరి 20 (తరణం విలేకరి)కడపలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిర్మించిన నాణ్యమైన టి డ్కో ఇళ్లు ఇవి అని సెల్ఫీ చాలెంజ్ చేశారు . మీ పాలనలో ఎందుకు ఇవి పంపిణీ కాలేదు అని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి స్వంత జిల్లాలో మీరు కట్టిన ఒక్క ఇల్లు అయినా ఇంత నాణ్యంగా ఉందా అని అన్నారు.మేము ఇది చేసాం అది చేశాం.. అని అనడం తప్పా మీరు ఏం చేశారు అని ప్రశ్నించారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి




రాజంపేట ఫిబ్రవరి .20 (తరణం ప్రతినిధి)పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ అధికారి డాక్టర్ ఎల్ రాజమోహన్ రెడ్డి తెలిపారు. మంగ్లవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజంపేట ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదవ రోజు వత్తలూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గుంతలు తవ్వి, మొక్కలు నాటి , నీళ్లు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులు విద్యతోపాటు సమాజ సేవలో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసము మొక్కలు చాలా అవసరమని కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం తమ కర్తవ్యం గా భావించి పరిసర ప్రాంతాలలో ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్క నాటినట్లయితే పర్యావరణ పరిరక్షణ కోసం, మానవ మనుగడ కోసం నిరంతరము కృషి చేసిన వారమవుతామని చెట్లు లేకపోతే భూమి మీద జీవరాసుల యొక్క మనుగడ ప్రశ్నార్థకమవుతుందని, మనుషులకు కావలసిన ఆక్సిజన్ లభించటానికి భూమి మీద మొక్కలను విరివిగా పెంచవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు , ఎన్ ఎస్ ఎస్ వాల్ ఇంటర్లు పాల్గొన్నారు .

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పక పాటించాలి

**-ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వైలెన్స్ అధికారుల**
**శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్**
**వి.విజయరామరాజు**






కడప, ఫిబ్రవరి 20 (తరుణం బ్యూరో) : ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు.. రానున్న సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఎన్నికల నిర్వహణ అధికారులను ఆదేశించారు. మంగళవారం కడప జిల్లా పరిషత్ సభా భవనంలో సాధారణ ఎన్నికలు- 2024 లకు సంబంధించి ఈఆర్ఓలు, సబ్ డివిజనల్ పోలీసు అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్స్, వీడియో సర్వైలెన్స్ టీమ్స్, వీడియో వ్యూవింగ్ టీమ్స్ మొదలైన ఎన్నికల ప్రవర్తన నియమావళి సిబ్బంది, అసెంబ్లీ నియోజకవర్గాల మాస్టర్ ట్రైనర్స్ కు కడప నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా కాలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు... అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అదనపు ఎస్పీ (అడ్మిన్) సుధాకర్ బాబులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా|| అంబవరం ప్రభాకర్ రెడ్డి, మెప్మా పీడీ సురేష్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనా అధికారి సురేష్ కుమార్, డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి జే.సురేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి వి.విజయరామరాజు మాట్లాడుతూ... మరో కొన్ని రోజుల్లోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నాకున్న నేపథ్యంలో.. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి సంసిద్ధం కావాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ ఎన్నికల నిర్వహణను అత్యంత ప్రాధాన్యతతో, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పక పాటించాలన్నారు. అందులో ముఖ్యంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా

ఉంటూ వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ.. పారదర్శక ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన 24 గంటలలోనే పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న పర్సన్స్ కు సంబందించిన ఫోటోలను ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా తొలగించాలన్నారు.ఎన్నికల విధి నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ.. చిత్తశుద్ధితో, భాధ్యతాయుతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మాస్టర్ ట్రైనర్లు పోలింగ్ అధికారులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా డీఎస్పీ లు, పోలీస్ సిబ్బంది, ఎన్నికల విధులకు హాజరయ్యే వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా ముగింపు



కడప ఫిబ్రవరి 20 (తరణం విలేకరి)20.02.2024.కడప, జిల్లాలో ఇంటర్మీడియట్ జనరల్ మరియు ఒకేషనల్ ప్రాక్టికల్స్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా ముగిశాయి. . జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు 73 , ఒకేషనల్ ప్రాక్టికల్స్ 17 పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం, జిల్లా అధికారుల సహాయ సహకారాలతో ప్రశాంతంగా జరిగాయని బండి వెంకట సుబ్బయ్య ఆర్ఐఓ కడప ఒక ప్రకటనలో తెలియజేశారు.

# “ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం”

**కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ**
**కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్ బాబా ఫక్రుద్దీన్**






కడప, ఫిబ్రవరి 20 (తరణం ప్రతినిధి ) కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్ బాబా ఫక్రుద్దీన్ కడప నగర శివార్లలో ఉన్న సరోజినీ నగర్ ఎస్టి కాలనీ నందు గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు“ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం” సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదరికం, లింగం, శారీరక వివక్షత, నిరక్షరాస్యత మరియు మతపరమైన వివక్షను తొలగించడానికి సామాజిక న్యాయం అందుబాటులోకి రావాలి అని అన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20వ తేదీన ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం పాటించాలని జనరల్ అసెంబ్లీ 2007 నవంబర్ 26 వ తేదీ నిర్ణయించింది అని అన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం నాలుగు సూత్రాలు:ఈక్విటీ, యాక్సిస్, పార్టిసిపేషన్ మరియు రైట్స్. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం సామాజిక అన్యాయంపై అవగాహన పెంచడం మరియు పేదరికం లింగం శారీరక వివక్ష నిరక్షరాస్యత మరియు మతపరమైన వివక్షను నిర్మూలించడానికి మరియు సామాజికంగా ఏకీకృతమైన సమాజాన్ని రూపొందించడానికి ప్రపంచవ్యాప్తంగా విభిన్న వర్గాలను ఒక చోట చేర్చడం. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ హెచ్ వెంకటసుబ్బయ్య, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ కరీముల్లా భాష, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కే మునిస్వామి, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్ యోగయ్య, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ లక్ష్మీనారాయణ, పారా లీగల్ వాలంటరీ జె సురేష్ సహాయం మరియు సరోజినీ నగర్ గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

# యల్లటూరు శ్రీనివాస రాజు ని కలిసిన అతికారి కృష్ణ



రాజంపేట. ఫిబ్రవరి. 20 (తరణం ప్రతినిధి)ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) లో మంగళవారం రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజుని జనసేన నాయకులు అతికారి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు.ఆయనను సాదరంగా స్వాగతించి శాలువాతో సత్కరించిన యల్లటూరు శ్రీనివాస రాజు.ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర, నాసరా న్, గురివిగారి వాసు, అబ్బిగారి గోపాల్, కె.ఆర్, రాజేష్ వర్మ, అతికారి వెంకటయ్య, తెలుగుదేశం నాయకులు మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ల చంద్రమౌళి, అదృష్టదీపుడు,కంబయ్యగారి నరసింహ కార్యకర్తలు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.